www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 32 సంచిక : 54 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Sunday, June, 14, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

# హైదరాబాద్‌లో భారీ వర్షం

## - పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం
## - అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్
## - అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వెళ్లాలని ఆదేశం





**హైదరాబాద్,జూన్13 :** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, అమిర్‌పేట, యూసుఫ్‌గూడ, సనత్ నగర్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, హైదర్ నగర్, ప్రగతినగర్, మూసాపేట్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. శంషాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారి జలమయమై చెరువును తలపిస్తోంది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు.



## సిరిసిల్ల మనబడి మనబాధ్యతలో బండి

### ఎస్పీ హాజరు కాకపోవడంపై మంత్రి ఆగ్రహం

**రాజన్న సిరిసిల్ల,జూన్13 :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బి. గీతేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్లలోని కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన 'మన బడి-మన బాధ్యత' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేశ్ బి. గీతే హాజరు కాకపోవడంపై బండి సంజయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మాత్రమే ఉండటంతో.. 'ఎస్పీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. తాను సాధారణ కార్యకర్తను కాదని, కేంద్రమంత్రిగా పాల్గొంటున్న కార్యక్రమానికి జిల్లా పోలీసు అధికారి హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీని ఉద్దేశించి మాట్లాడుతూ.. 'మీ ఎస్పీకి బీఆర్ఎస్‌పై అంత ప్రేమ ఎందుకని ప్రశ్నించారు. అవసరమైతే బీఆర్ఎస్‌లో చేరాలని వ్యంగ్యంగా అన్నారు. అధికార యంత్రాంగం రాజకీయ పక్షపాతం లేకుండా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అధికారులు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ ఆదేశించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

### విదేశీ పర్యటనకు ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూన్13:** భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, స్లోవేకియాలలో మోదీ పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయా దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలపై చర్చలు జరపడంతోపాటు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 దేశాల సదస్సులో కడా పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారు. ఇందుకోసం న్యూఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి శనివారం ప్రధాని ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లారు. 1993 తర్వాత భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. 14, 15 తేదీల్లో మోదీ స్లోవేకియాలో పర్యటిస్తారు. అక్కడి అధ్యక్షుడు పీటర్ పల్లెగ్రినితోపాటు ప్రధాని రాబర్ట్ ఫికోతో సమావేశమవుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించి, పలు ఒప్పందాలు కుదుర్చుకుంటారు. అనంతరం ఫ్రాన్స్ చేరుకుంటారు. 16,17 తేదీల్లో ఫ్రాన్స్‌లోని ఈవియన్‌లో ఉంటారు. అక్కడ జరిగే జీ7 దేశాల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు విదేశీ నేతలు, ప్రతినిధులు హాజరవుతారు. వారితో దక్షిణాది ప్రపంచం గురించి చర్చిస్తామని మోదీ తెలిపారు. అనంతరం 18వ తేదీన ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో జరిగే వివాటెక్ 2026 సదస్సులో పాల్గొంటారు.

## సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ

### - 335 మంది డిపెండెంట్ కార్మికులకు నియామక పత్రాలు
### - కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: భట్టి



**మంచిర్యాల,జూన్13:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి డిపెండెంట్ కార్మికుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన 335 మంది డిపెండెంట్ కార్మికులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై నియామక పత్రాలను అందజేశా రు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమా ర్క మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ తెలం గాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాం టిదని, కార్మికుల సంక్షేమానికి తమ ప్ర భుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేసి, బాధిత కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పనిచే స్తున్నామని చెప్పారు. ఉద్యోగాలు సాధించిన యువత క్రమశిక్షణతో పనిచేసి సింగరేణి పురోభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## గడువుకు ముందే పంజాబ్ ఎన్నికలు


### - నవంబర్‌లోనే ఎన్నికలు జరిగే ఛాన్స్
### - పార్టీ కార్యాకర్తలు ప్రచారంలోకి దిగండి - కేజ్రీవాల్ సంకేతాలు



**చండీగఢ్,జూన్13 :** పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు గడువు కంటే ముందుగానే జరిగేఅవకాశం ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంకేతాలిచ్చారు. 2027 ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉండగా, 2026 నవంబర్‌లోనే ఎన్నికలు జరగవచ్చని అన్నారు. 'ఆప్' ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొనసాగుతారని ప్రకటించారు. బటిండాలో శనివారంనాడు జరిగిన రోడ్‌షోలో కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు తక్షణం ఎన్నికల ప్రచారానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముందస్తు ఎన్నికలకు కారణాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి మద్దతుగా నిలిచిన ఓటర్లకు కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారు. బర్నాలా, మోగా,బటాలా, బటిండా మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్లుగా ఆప్ కౌన్సిలర్లు ఎన్నికయ్యారని, పార్టీ పాలనపై ప్రజలకున్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తోందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొనసాగుతారని, మరోసారి మాన్ సీఎం అయ్యేందుకు పార్టీ కార్యకర్తలందరూ కృషి చేయాలని కేజ్రీవాల్ కోరారు. గత నాలుగేళ్లుగా పంజాబ్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని, మద్దతును సాధించిందని అన్నారు. పార్టీల పేరు చెప్పకుండా విపక్షాలపై కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. ఒకటి 'చిట్టా పార్టీ',మరొకటి 'ఫైటింగ్ పార్టీ', మూడో పార్టీ 'ఈడీ పార్టీ' అని అభివర్ణించారు. డ్రగ్స్ సమస్యలు, అంతర్గత పోరాటాలు, సెంట్రల్ ఏజెన్సీలతో ప్రత్యర్థులను భయపెట్టే పార్టీలుగా వారినిపోల్చారు. ప్రజాసంక్షేమ, అభివృద్ధి కోసం పని చేసే పార్టీ ఆప్ మాత్రమేనని, పంజాబ్ నేతల్లో అత్యంత నిజాయితీ కలిగిన ముఖ్యమంత్రుల్లో భగవంత్ మాన్ ఒకరని ప్రశంసించారు. గత ప్రభుత్వాలు అవినీతి, కుంభకోణాల ఆరోపణలు ఎదుర్కొన్నాయని, మాన్ హయాంలో అలాంటి ఆరోపణలు ఒక్కటి కూడా లేవని అన్నారు.

## మ్యాగీ నూడిల్స్‌లో పురుగులు..?

### సోషల్ మీడియా వార్తలను ఖండించిన నెస్లే



**న్యూఢిల్లీ,జూన్13 :** మ్యాగీ నూడుల్స్‌లో పురుగులు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న విమర్శలపై నెస్లే ఇండియా సంస్థ స్పందించింది. అవన్నీ నిరాధార ఆరోపణలని స్పష్టం చేసింది. మ్యాగీ ప్యాకెట్‌లో పురుగులు కనిపించాయని ఓ నెటిజన్ చేసిన పోస్ట్ వైరల్ కావడంతో ఈ అంశంపై చర్చ మొదలైంది. భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ ఈ ఫిర్యాదుపై దృష్టి సారించి, సంస్థ నుంచి వివరణ కోరింది. తమ ఉత్పత్తులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన ఫైలింగ్‌లో నెస్లే స్పష్టం చేసింది. మ్యాగీ నూడుల్స్‌పై ఆరోపణలు ఒక ధ్రువీకరించని సోషల్ మీడియా ఖాతా నుంచి వచ్చాయని నెస్లే ఇండియా స్పష్టం చేసింది. ఫిర్యాదు చేసిన వ్యక్తిని సంప్రదించి నమూనా పంపించాలని పలుమార్లు కోరినా ఎలాంటి స్పందనా రాలేదని తెలిపింది. దీంతో అసలు ఉత్పత్తి నమూనాను పరిశీలించే అవకాశం లభించలేదని పేర్కొంది. ఆరోపణలు వచ్చిన బ్యాచ్‌కు సంబంధించిన రిఫరెన్స్ నమూనాలను నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్‌కు పంపించినట్లు నెస్లే వెల్లడించింది.

## అభిషేక్ బెనర్జీ నివాసంలో పోలీసుల తనిఖీలు

### తాళం పగులగొట్టి సోదాలు చేశారని టిఎంసి ఆరోపణ..!




**కోల్‌కతా,జూన్13:** తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ నివాసంలో పోలీసులు శుక్రవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. అభిషేక్ బెనర్జీ వ్యక్తిగత సహాయకుడు సుమిత్ రాయ్ కోసం గాలిస్తున్న పోలీసులు కాళీఘాట్‌లోని అభిషేక్ నివాసానికి వెళ్లి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించినట్టు టీఎంసీ వర్గాలు తెలిపాయి. సోదాల అనంతరం పోలీస్ టీమ్ అక్కడి నుంచి వెళ్లిపోయింది. విషయం తెలిసిన పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఆశచూపి కొందరి నుంచి సుమిత్ రాయ్ డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలకు సంబంధించి కోల్‌కతా పోలీసులు ఈ సోదాలు జరిపినట్టు చెబుతు న్నారు. పోలీసుల తనిఖీలపై అభిషేక్ బెనర్జీ మండిపడ్డారు. పోలీసులు వచ్చినప్పుడు తన ఇంటికి తాళం వేసి ఉందని, తాళాలు పగులగొట్టి మరీ సోదాలు జరిపారని చెప్పారు. 'నా ఇల్లు మొత్తం గాలించారు. ఆయనను (సుమిత్ రాయ్) నేను దాచిపెట్టానో లేదో దర్యాప్తు ఏజెన్సీని అడగండి' అని మీడియాతో మాట్లాడుతూ అన్నారు.

## తుని చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం కేసు కీలకంగా భావిస్తున్న పెంపుడు కుక్క మృతి

**కాకినాడ,జూన్13:** తుని చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం కేసులో కీలకంగా భావిస్తున్న పెంపుడు కుక్క అనుమానాస్పదంగా మృతిచెందింది. ఈ ఘటనతో కేసు దర్యాప్తులో కొత్త అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల 6వ తేదీన చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యమైన సమయంలో ఆమె వెంట వెళ్లిన పెంపుడు కుక్క కూడా కొంతకాలం కనిపించకుండా పోయింది. మూడు రోజుల తర్వాత కుక్క తిరిగి ఇంటికి వచ్చింది. ఆ తర్వాత నుంచి అది విచిత్రంగా ప్రవర్తించడంతో కుటుంబ సభ్యులు, పోలీసులు దాన్ని పర్యవేక్షణలో ఉంచారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు ఆ కుక్కకు జీపీఎస్ ట్రాకర్ అమర్చారు. దాని కదలికలను నిన్న ప్రత్యేకంగా పరిశీలించారు. చిన్నారి అదృశ్యం కేసులో ఆ కుక్క కీలకఆధారాలు ఇవ్వవచ్చని భావించారు. ఈ నేపథ్యంలో డాగ్ ప్రవర్తనపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. అయితే, గత రెండు రోజులుగా కుక్క ఆరోగ్యం క్షీణించడంతో వెటర్నరీ వైద్యులు చికిత్స అందించారు. గతరాత్రి కుక్కకు ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత, ఈరోజు ఉదయం అనారోగ్యంతో మృతిచెందింది. ఈ అనూహ్య ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చిన్నారి అదృశ్యం కేసులో పెంపుడు కుక్క మృతి కారణంగా కీలక ఆధారం కోల్పోయినట్లయింది.

# నిరుపేదలకు అండగా
# సీఎం సహాయ నిధి - ఎమ్మెల్యే వేముల

నిరుపేదలకు అత్యవసర సమయాల్లో సీఎం సహాయనిధి పథకం భరోసానింపుతున్నదని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన రూ. 45.25 లక్షల విలువైన 138 చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. పేద కుటుంబాలు అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందుతుందని తెలిపారు. నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని, రామన్నపేట మండలంలో మరో మూడు రోజుల్లో పూర్తవుతుందని, ఈ ఏడాది రైతులు రికార్డు స్థాయిలో పంట పండించారని, గతంలో ఎన్నడూ లేని విధంగా దిగుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు అయిన మూడు రోజుల్లోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని అన్నారు. కాళేశ్వరం లేకుండానే ఇన్ని పంటలు పండాయంటే, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే పంటల దిగుబడి




పెరిగిందనేది అబద్ధమని రుజువైందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని మరింత మంది పేద ప్రజలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 74 అమలు చేయాలని
# పారా క్రీడాకారుల డిమాండ్

## -కోకోర్టు ఆదేశాలు ఉన్నా 2 శాతం రిజర్వేషన్లు అమలు కాలేదని ఆవేదన

హైదరాబాద్, జూన్ 12 (ప్రజా దర్బార్) : క్రీడా విభాగంలో పారా క్రీడాకారులకు జీవో నెం.74 ప్రకారం కల్పించాల్సిన 2 శాతం రిజర్వేషన్లను తెలంగాణ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అంతర్జాతీయ పారా వాలీబాల్ క్రీడాకారుడు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అమరారపు సైదులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రూప్స్‌తో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో పారా క్రీడాకారులకు కేటాయించాల్సిన 2 శాతం రిజర్వేషన్లు సమర్థవంతంగా అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభ కనబరిచిన దివ్యాంగ క్రీడాకారులు విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక రంగాల్లో నష్టపోతున్నారని పేర్కొన్నారు. 2023లో గౌరవ హైకోర్టు జీవో నెం.74 ప్రకారం స్పోర్ట్స్ కోటాలో పారా స్పోర్ట్స్‌ను కూడా చేర్చి 2 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. అలాగే 2025 నూతన క్రీడా విధానం అమలులోకి వచ్చి దాదాపు పది నెలలు గడుస్తున్నప్పటికీ, పారా క్రీడాకారుల సంక్షేమం, ఉద్యోగ అవకాశాలపై స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్నారు. ఇటీవల విడుదలైన ఏఈఈ ఉద్యోగ నోటిఫికేషన్‌లో పారా క్రీడాకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించిన సైదులు, వెంటనే ఆ నోటిఫికేషన్‌ను నిలిపివేసి జీవో 74 ప్రకారం రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో అమలు



కాకపోవడం వల్ల టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో జరిగిన గ్రూప్-1 నియామక ప్రక్రియలో కూడా తాను నష్టపోయానని తెలిపారు. గ్రూప్-1 కేటగిరీలో పారా స్పోర్ట్స్ రిజర్వేషన్ కింద నిలిపివేయబడిన ఒక పోస్టును తనకు కేటాయించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నెం.74 ప్రకారం 2 శాతం రిజర్వేషన్లను అమలు చేసి, నష్టపోయిన పారా క్రీడాకారులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తలారి సంజీవయ్య, ఎస్.బాబు, ప్రశాంత్, మహేష్ నాయక్, రాజు, కోటేశ్వర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణ్, రామకృష్ణ, కృష్ణవేణి తదితర పారా క్రీడాకారులు పాల్గొన్నారు.


# దుబాయిలో 'బుర్జీల్' ప్రతినిధులను
# కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మల్యాల/జూన్,12 (ప్రజా దర్బార్:ఇటీవల దుబాయిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏడుగురు కార్మికులు, గాయపడిన తొమ్మిది మందికి 10 లక్షల దిర్హాంలు (రూ. 2.60 కోట్లు) మానవతా సహాయ ప్యాకేజీ ప్రకటించిన యూఏఈ కి చెందిన బుర్జీల్ హోల్డింగ్స్ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త, బిలియనీర్ డా. షంషీర్ వయలిల్ కు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు. డా. షంషీర్ వయలిల్ అందుబాటులో లేనందున, ఆయన కంపెనీ ప్రతినిధులు ఎ. విజయ కుమార్, అహ్మద్ బిన్ సులేమాన్, ఎం. ఉన్ని కృష్ణన్, డా. పంకజ్ కుమార్ భట్ లను శుక్రవారం దుబాయిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్ కొట్టాల సత్యం గౌడ్, దుబాయి లోని తెలంగాణ సామాజిక కార్యకర్తలు జువ్వాడి శ్రీనివాస రావు, శామ్యూల్ దామెర, సలావుద్దీన్, ఎస్వి రెడ్డి, ద్యాగతి మహిపాల్ యాదవ్, సుతారి సత్యనారాయణ, కోరెపు మల్లేష్, ముత్యం శంకర్ లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం, డా. షంషీర్ వయలిల్ తో సహా 'బుర్జీల్' ప్రతినిధులను హైదరాబాద్ కు ఆహ్వానించారు. సీఎం ఏ. రేవంత్ రెడ్డి సమక్షంలో మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేద్దామని ప్రతిపాదించారు. ప్రమాదంలో మృతిచెందిన ఏడుగురిలో, ముగ్గురు జగిత్యాల జిల్లాకు చెందిన వారున్నారు. ఒక్కొక్కరికి లక్ష దిర్హాంలు (రూ. 26 లక్షలు) చొప్పున ఆర్థిక సహాయం అందనున్నది. గాయపడిన తొమ్మిది మందికి వైద్య చికిత్స, పునరావాసం, ప్రభావిత కుటుంబాల పిల్లల విద్య కోసం కూడా సహాయం చేస్తారు. అంతకు ముందు రోజు ఎమ్మెల్యే దుబాయి లోని భారత రాయబార కార్యాలయాన్ని సందర్శించి కాన్సులేట్ అధికారులను కలుసుకున్నారు. మృతదేహాల తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. ప్రమాదంలో గాయపడ్డ వారిని రాషేద్ ఆసుపత్రిలో పరామర్శించారు. కాగా ఎమ్మెల్యే పర్యటనను దుబాయి లోని సామాజిక కార్యకర్తలు గుండెల్లి నర్సింలు, సుతారి సత్యనారాయణ, హైదరాబాద్ నుంచి ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ నంగి దేవేందర్ రెడ్డి లు సమన్వయం చేశారు.

# విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి:
# హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఎస్ డి .రాంకుమార్

హన్మకొండ ప్రజాదర్బార్ జూన్13 : ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకునేలా చూడాలని అలాగే విధుల నిర్వహణలో బాధ్యత యుతంగా మెలగాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ డి రాంకుమార్ ఆరోగ్య శాఖ సిబ్బందికి సూచించారు. శనివారం బాలసముద్రం లోని వడ్డెర కాలనీ ,వడ్డేపల్లి మిడిదొడ్డి కాలనీ అంగన్వాడి సెంటర్, ఎస్బిహెచ్ కాలనీలో నిర్వహిస్తున్న అవుట్ రీచ్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని అలాగే వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారి దగ్గర అందుబాటులో ఉన్నటువంటి వ్యాక్సిన్ లను, వ్యాక్సిన్ భద్రపరిచే విధానం అలాగే వారు వ్యాక్సిన్ ఇస్తున్న తీరును గమనించారు. మాతా శిశు సంరక్షణ కార్డు లో తల్లికి బిడ్డకు అందిస్తున్న అన్ని సేవలు వివరాలను సరిగా నమోదు చేయాలని, వ్యాక్సిన్ డ్యూలిస్ట్ ప్రకారం అందరికి సమాచారం అందించాలని అన్నారు. ఎం సి పి కార్డ్ లో వివరాలు సరిగా నమోదు చేయని ఏ ఎన్ యం లను మందలించారుఅలాగే అక్కడికి వచ్చినటువంటి తల్లులతో వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం లో ఓపిక ఇతర ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను మరియు సాధించిన ప్రగతిని ఆయన సమీక్షించారు. మెడికల్




స్టోర్ మరియు వ్యాక్సిన్ భద్రపరిచే విధానాన్ని ఆయన పరిశీలించారు. వైద్యాధికారులు మరియు సూపర్వైజర్లు సిబ్బందికి అవసరమైనటువంటి సూచనలు అందిస్తూ వారి పనితీరును మెరుగుపరిచేలా, రికార్డుల నిర్వహణ సరిగా ఉండేలా చూడాలన్నారు. వడ్డేపల్లి వైద్యాధికారి డాక్టర్ మాలిక బోడగుట్ట వైద్యాధికారి డాక్టర్ సృజనలు పాల్గొన్నారు.

# మా సంఘాల నిధులు కాజేశాడు
# ఇప్పించండి మహాప్రభు

## - ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అంటున్నా అధికారులు మాత్రం మాకు పంగనామాలు పెడుతున్నారు- పదేళ్లుగా స్వయం సహాయక నిధులను గోల్మాల్ చేస్తున్నవి వివోప -పైసాపైసా కూడా పెట్టుకుంటే వివోప లక్ష్మయ్య గద్దలాగా మా డబ్బులు దోచుకపోతున్నాడు- విఓప పై జిల్లా నుండి మండలం దాకా ఎక్కడ ఫిర్యాదు చేసిన పట్టించుకునే అధికారి లేడా






దేవరకొండ మండలం 12 జూన్ ప్రజా దర్బార్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పలు గ్రామాలలో నివసిస్తున్న నిరుపేద మహిళలకు స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి మహిళా స్వయం సహాయక సంఘాలకు (SHGs) వడ్డీ లేని రుణాలను అందిస్తు న్నారు. దీని కింద మహిళా సంఘాలకు అప్పట్లో ఇస్తున్న రూ.5 లక్షల వడ్డీ లేని రుణాల పరిమితిని ఏకంగా రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచింది. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ఐదేళ్లలో లక్ష కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించాలని ప్రభుత్వం ప్రణాళికలు చేసి మహిళలకు ఏటా రూ.20,000 కోట్ల చొప్పున బ్యాంక్ లింకేజీ రుణాలు అందించాలని నిర్ణయించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవసరమైన సదుపాయాలను, ప్రత్యేక నిధులను ప్రభుత్వం విడుదల చేస్తోంది. దీని అధునిగా చూసుకొని కొంతమంది ఉన్నత అధికారులు క్రింది స్థాయి సిబ్బంది అందిన కాడికి ఎవరికి దొరికినంత వారు దోచుకునే పక్కా ప్రణాళికలు వేసుకుంటున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే :-నేరేడుగొమ్ము మండలం,తిమ్మాపురం గ్రామంలో జిల్లా లక్ష్మయ్య అనే గ్రామ సంఘ సహాయకుడు(వివోఏ) ఆర్థిక అవకతవకలకు,మోసానికి పాల్పడ్డారని,దేవరకొండలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా వివిధ కమ్యూనిటీ బ్యాంక్ ఖాతాల నుండి వేల రూపాయల నకిలీ సంతకాలు,అనధికారిక బ్యాంకు బదిలీలు చేశాడని నల్గొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డిఆర్డిఓ)కి, మూడు నెలల క్రితం తేది:12 మార్చి 2026న అధికారిక అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి ఉపయోగం లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. దుర్వినియోగం చేయబడిన నిధులపై విచారణ జరపాలని,నిందితుడైన అధికారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్న సమబావ అనుబంధ సంఘాల సభ్యులకు ఎక్కడ న్యాయం దొరుకుతుందో తెలియక నల్లగొండ జిల్లా యంత్రాంగం నుండి మండలం అధికారుల వరకు తిరగని కార్యాలయం లేదు ఎక్కడను మెట్లు లేదు. అయినా వీరి సమస్యకు పరిష్కారం దొరకలేదు. చేసేది ఏమీలేక నేరుగా నేరడిగొమ్ము పోలీస్ స్టేషన్లో జెల్ల లక్ష్మయ్య పై ఫిర్యాదు చేసిన స్వయం సహాయక సంఘాల అధ్యక్షులు సభ్యులు. గ్రామానికి సంబంధించిన జెల్లా లక్ష్మయ్య స్వయం సహాయక సంఘాలకు అసిస్టెంట్ (ఐూూ)గా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఆయన దేవరకొండలో నివాసం ఉంటూ, గ్రామ సంఘం స్వయం సహాయక సంఘాల(SHG)సభ్యులకు అందుబాటులో ఉండటం లేదని సంఘాల సభ్యులు తీవ్రంగా విమర్శించారు. 2018నుండి ఎలాంటి సమావేశాలు నిర్వహించడం లేదు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద మహిళలకు అందడం లేదు. ముఖ్యంగా, గ్రామ సంఘం కార్యవర్గ సభ్యులకు (ఐదీం) తెలియకుండా, వారి సంతకాలను ఫోర్జరీ చేసి, గ్రామ సంఘం,వాటర్ షెడ్ నిధులను తన వ్యక్తిగత ఖాతాకు,ఇతరుల ఖాతాలకు మళ్ళించి దుర్వినియోగానికి పాల్పడ్డారు. నిధుల దుర్వినియోగ వివరాలు(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,దేవరకొండ:011310100077771):గ్రామ సంఘం ఆర్థిక లావాదేఎలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నాము. నిధుల దుర్వినియోగానికి మరియు ఫోర్జరీకి 02-03-2018: రూ.35,000/- ఫోర్జరీ సంతకాలతో సరస్వతి (VO కార్యదర్శి) వ్యక్తిగత ఖాతాకు మళ్ళించి, అందులో రూ.15,000/- తను తీసుకున్నారు. దీనిపై సభ్యులు నిలదీయగా 24-09-2018న తిరిగి జమ చేశారు. 13-03-2018: రూ.20,000/-ఫోర్జరీ సంతకాలతో CIF ఖాతాకుబదిలీ చేశారు. 17-04-2018 & 20-07-2018: .2,000/-5.10,000/-సరస్వతి (VO కార్యదర్శి) వ్యక్తిగత ఖాతాకు మళ్ళించి తన వ్యక్తిగతానికి వాడుకున్నాడు. 21-04-2018: రూ. 18,000/- నేరుగా తన సొంత ఖాతాకు బదిలీ చేసుకున్నారు. 21-07-2018: రూ. 10,000/- కోశాధికారి మంగమ్మ వ్యక్తిగత ఖాతాకు మళ్ళించారు. 23-07-2018: రూ. 60,000/- లను తన వ్యక్తిగత ఖాతాలోకి మార్చుకోగా,సభ్యులు ప్రశ్నించడంతో తేది:04.08.2018 న రూ.60,000/-మొత్తాన్ని తిరిగి జమ చేశారు. సరస్వతి (VO కార్యదర్శి) వ్యక్తిగత ఖాతాకు మళ్ళించి తన వ్యక్తిగతానికి వాడుకున్నాడు. 07-01-2019: మరొకసారి రూ.60,000/- ఫోర్జరీ సంతకాలతో తన సొంత ఖాతాకు మళ్ళించుకున్నారు. అంతేకాకుండా, తిమ్మాపురం గ్రామ సంఘం నిధులను నేరేడుగొమ్ము సంఘాలకు SN లోన్ల రీపేమెంట్ రూపంలో మళ్ళించి,వారు తిరిగి చెల్లించిన మొత్తాన్ని ఇతర SHG,SN రుణాలకు మల్లించినాడు. కావున, ఉన్నతాధికారులు స్పందించి మా గ్రామ సంఘం ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. నిధుల దుర్వినియోగానికి,ఫోర్జరీకి పాల్పడిన విఓఏ జెల్ల లక్ష్మయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తిమ్మాపురం స్వయం సహాయక అనుబంధ సంఘాల అధ్యక్షులు మెంబర్లు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన అధికారులు
# నర్సాబాయి కుంట అభివృద్ధికి అడుగులు

## - రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సర్వే పూర్తి - పార్కు అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం

రాజేంద్రనగర్,జూన్ 12(ప్రజాదర్బార్) మార్కండేయనగర్‌లోని నర్సాబాయి కుంట అభివృద్ధి అంశంలో నెలలుగా కొనసాగుతున్న జాప్యంపై స్థానికుల ఆందోళనల నేపథ్యంలో అధికారులు ఎట్టకేలకు కదిలారు. ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు జీహెచ్‌ఎంసీ అధికారులు శుక్రవారం కుంట ప్రాంతాన్ని పరిశీలించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన సర్వే,కొలతల ప్రక్రియను చేపట్టారు. శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం వెనుక భాగంలో ఉన్న నర్సాబాయి కుంట ప్రమాదకరంగా మారడంతో పాటు అపరిశుభ్రతకు కేంద్రంగా మారిందని స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేశారు. కుంట చుట్టూ రక్షణ గోడ లేకపోవడంతో భక్తులు,స్థానికులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్,ఉమ్మడి దేవాలయ కమిటీలు,సత్యసాయి పొదుపు సంఘం ప్రతినిధులు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించగా, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా ప్రాంతాన్ని సందర్శించి అభివృద్ధి పనులపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శాఖల మధ్య సమన్వయ లోపాల కారణంగా పనులు ముందుకు సాగకపోవడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. దీనికి



కొనసాగింపుగా అత్తాపూర్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట శేషయ్య,ఏఈ వేణుగోపాల్,వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్‌రెడ్డి బృందం కుంటను పరిశీలించి సుమారు 70 మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రాథమిక సర్వే నిర్వహించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నర్సాబాయి కుంటను భవిష్యత్తులో పార్కుగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని, జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేందర్‌గౌడ్ మార్గదర్శకత్వంలో అవసరమైన చర్యలు వేగవంతం చేస్తున్నట్లు ఈఈ వెంకటశేషయ్య వెల్లడించారు.

# మన బడి -- మన బాధ్యత లో భాగంగా పారశాలల పరిశుభ్రత
# బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి

ఇల్లందకుంట ప్రతినిధి, జూన్ 13 (ప్రజా దర్బార్): ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు చేపట్టిన "మన బడి -- మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట మండలంలో శుక్రవారం స్వచ్ఛ పారశాల కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పారశాల ప్రాంగణం, తరగతి గదులను శుభ్రం చేశారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ పారశాలల్లో సర్పంచ్‌లు, ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి సంపెల్లి సంపత్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, ఇంగ్లే ప్రభాకర్, కంకణాల సురేందర్‌రెడ్డి, సామ కర్ణాకర్‌రెడ్డి, చింతల ఐలయ్య, రావుల విజయ్‌బాబు, దార సురేష్, రేణుకుంట్ల శ్యామలకుమార్, తోడేటి శ్రీనివాస్, గోపాల్,




మట్ట పవన్‌రెడ్డి, ఏనుగు సురేందర్, చదువు సాయిరెడ్డి, ఇంగ్లే రమేష్, జిల్లెల్ల శ్రీపాల్‌రెడ్డి, ఇంగ్లే సురేష్, గురుకుంట్ల సంజీవ్, వడ్లకొండ జలపతి, లచ్చన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Sunday, June, 14, 2026

# సీతారాంపూర్‌లో ఎర్రమట్టి మాఫియాపై ఉక్కుపాదం

## ప్రభుత్వ భూమిలో అక్రమ మట్టి తవ్వకాలు టిప్పర్లు స్వాధీనం షాబాద్ తహసిల్దార్.

షాబాద్ జూన్13(ప్రజాదర్బార్):-షాబాద్ మండల పరిధిలోని సీతారాంపూర్ ప్రాంతంలో టీజీఐఐసీ (TGIIC) ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. ప్రభుత్వ భూమిని ఇష్టానుసారంగా చదును చేస్తూ భారీ ఎత్తున మట్టిని తవ్వి విక్రయిస్తున్న మట్టి మాఫియా దందాను గుర్తించిన షాబాద్ తహసిల్దార్ ఎండి అన్వర్ నేతృత్వంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఆరు టిప్పర్ల ను స్వాధీనం చేసుకుని షాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అధికారుల వివరాల ప్రకారం,అనుచరులతో కలిసి ప్రభుత్వ భూమిలో భారీగా మట్టి తవ్వకాలు చేపట్టి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. భూమిని పూర్తిగా తవ్వి చదును చేసి, అందులోని మట్టిని వివిధ ప్రాంతాలకు తరలిస్తూ లక్షల రూపాయల ఆదాయం పొందినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ప్రభుత్వ అనుమతులు లేకుండానే జరగడం పట్ల అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్వాధీనం చేసుకున్న టిప్పర్ల నంబర్లు:

(1) TG 30T 3618
(2) TS 07UP 1035
(3) TS 15UE 7905
(4) TS 34T 9364
(5) TS 08UE 5755
(6) TS 12UA 6646

ఈ టిప్పర్లు మట్టి తరలింపులో ఉపయోగిస్తున్నట్లు గుర్తించి సీజ్ చేసినట్లు తహసిల్దార్ ఎండి అన్వర్ తెలిపారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను ఆక్రమించడం, అక్రమంగా మట్టి తవ్వడం, సహజ వనరులను దోపిడీ చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.



మట్టి మాఫియా కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో పాల్గొన్న వారిపై మైనింగ్, రెవెన్యూ మరియు ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్థానిక గ్రామస్తులు కూడా ప్రభుత్వ భూములను కాపాడాలని, అక్రమ తవ్వకాల వల్ల భూ గర్భ జలాలపై, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా రాత్రి వేళల్లో భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని, అధికారుల దాడులతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా మరిన్ని తనిఖీలు నిర్వహించనున్నట్లు సమాచారం. అక్రమ మట్టి తవ్వకాల వెనుక ఉన్న పూర్తి నెట్‌వర్క్‌ను వెలికితీసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

# అన్నారంలో ఘోరం... తాగుడు మానుకోమన్నం దుకు తల్లి ఆత్మహత్య కాదు..!!! కొడుకే కడతేర్చాడు?

**- ఉరివేసుకుని చనిపోయిందంటూ అంత్యక్రియలకు కుటుంబ సభ్యుల చకచకా ఏర్పాట్లు!- సరిగ్గా పాడె కట్టే సమయానికి ఎంట్రీ ఇచ్చిన పోలీసులు.. శ్మశానంలో అడ్డుకున్న వైనం!-కష్టపడే తల్లిపై కక్షగట్టి ప్రాణం తీశాడంటూ గ్రామస్తుల బహిరంగ ఆరోపణ.. రామారెడ్డి మండలంలో తీవ్ర సంచలనం??**

రామారెడ్డి, 13 జూన్ ( ప్రజాదర్బార్ ):రామారెడ్డి మండలం అన్నారం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున ఒక ఘోర కలియుగ విపరీతం వెలుగుచూసింది. కన్నతల్లి మద్యం తాగు తోందనే నెపంతో ఒక కొడుకు ఆమెపై కక్షగట్టి కడతేర్చాడంటూ గ్రామస్తులు చేస్తున్న ఆరోపణలు ఉమ్మడి కామారెడ్డి జిల్లాలో తీవ్ర సంచలనం రేపు తున్నాయి. కుటుంబ సభ్యులు దీనిని ఆత్మహత్య గా చిత్రీకరించి, గుట్టుచప్పుడు కాకుండా అంత్యక్రి యలు ముగించేందుకు ప్రయత్నించగా.. చివరి నిమిషంలో పోలీసులు రంగప్రవేశం చేసి అడ్డుకో వడం స్థానికంగా కలకలం రేపింది.

కూలి పనులకు వెళ్తూ.. మద్యానికి బానిసైన తల్లి వివరాల్లోకి వెళ్తే...

అన్నారం గ్రామానికి చెందిన అల్లపు లక్ష్మి (44, భర్త కీ.శే. రాములు,ఒడ్డెర కులం) రోజువారీగా కష్టాన్ని నమ్ముకుని జీవించేది. ఎక్కడ కూలి పని దొరికితే అక్కడికి వెళ్లి, కష్టపడి పనులు ముగించు కొని ఇంటికి వచ్చిన తర్వాత ఆమె మద్యం సేవి స్తూ ఉండేదని గ్రామస్తులు తెలిపారు. గత కొంత కాలంగా ఆమె విపరీతంగా మద్యానికి బానిస కావడంతో.. ఈ విషయమై కూతురు సూర శిరీష కుమారుడు రాము పలుమార్లు ఆమెను మందలిం చారు. కుటుంబ సభ్యుల కథనం....తాగుడు మానుకోమన్నందుకు ఉరివేసు కుంది.కుటుంబ సభ్యులు చెప్తున్న వివరాల ప్రకారం.. శుక్రవారం (12-06-2026) ఉదయం కొడుకు రాముకు, తల్లి లక్ష్మికి మధ్య తాగుడు విషయమై తీవ్రస్థాయిలో గొడవ జరిగింది. ఇకపై ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం ముట్టకూడదని రాము తల్లిని గట్టిగా హెచ్చరించాడు. దీనితో తీవ్ర మనస్తాపానికి గురైన లక్ష్మి, ఉదయం 07:18 గంటల ప్రాంతంలో తన కుమార్తె శిరీషకు ఫోన్ చేసి, తమ్ముడు నన్ను ఖచ్చితంగా మందు తాగొద్దని హెచ్చరించాడు, నాకు ఉండబుద్ధి కావడం లేదు.. నేను ఉరివేసుకు ని చనిపోతున్నా అని చెప్పి ఫోన్ కట్ చేసింది. కంగారుపడిన కుమార్తె శిరీష వెంటనే తమ్ముడు రాముకు ఫోన్ చేసి విషయం చెప్పింది. రాము ఆందోళనతో ఇంటికి వెళ్లి చూడగా, లోపల నుంచి తలుపులు పెట్టి ఉన్నాయి. ఇంటి ముందు ఉండే దోనాడు సంతోష్ తో కలిసి కిటికీ లోంచి చూడగా, లక్ష్మి అప్పటికే చీరతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించింది. వెంటనే వారు తలుపులు బద్దలు గొట్టి, కొడవలితో చీరను కోసి కిందకు దించారు. అంబులెన్స్ సిబ్బంది వచ్చేసరికే ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామస్తు ల సంచలన ఆరోపణలు ఆత్మహత్య కాదు..కొడుకే కడతేర్చాడు!'అయితే ఈ కథనాన్ని అన్నారం గ్రామస్తులు



పూర్తిగా తిరస్కరిస్తున్నారు. లక్ష్మి ఆత్మహత్య చేసుకోలేదని, కన్నకొడుకే ఆమెపై కక్షగట్టి దారుణంగా కడతేర్చాడని గ్రామస్తులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. హత్య ఉదంతం ఎక్కడ బయటపడుతుందోననే భయంతోనే.. కుటుంబ సభ్యులు కొందరు వ్యక్తుల సహాయంతో ఎవరికీ తెలీకుండా గుట్టుచప్పుడు కాకుండా అంత్యక్రియలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారని స్థానికులు చెప్తున్నారు.శ్మశానంలో ప్రత్యక్ష మైన పోలీసులు.. శవం స్వాధీనం! ?శుక్రవారం ఉదయం లక్ష్మి శవానికి అంత్యక్రి యలు చేయబో యే తరుణంలో, గ్రామం నుంచి అందిన రహస్య సమాచారంతో రామారెడ్డి పోలీసులు రంగంలోకి దిగారు. అంత్యక్రియలను మధ్యలోనే అడ్డుకొని, లక్ష్మి శవాన్ని తమ స్వాధీనం లోకి తీసుకున్నారు. అనంతరం పంచనామా నిర్వ హించి, పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి మృతురాలి కుమార్తె సూర శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకే పోలీసులు కేసు నమోదు చేసుకునిదర్యాప్తు జరుపుతున్నా రు. అయితే, ఏది నిజమో.. ఏది అబద్ధమో తెలి యాలంటే సంబంధిత ఉన్నతాధికారులు పూర్వా పరాలపై గ్రామంలో నిక్కచ్చితంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. కన్నతల్లిని పొట్టనబెట్టుకున్న కొడుకుపై కఠినమైన శిక్ష విధించాలంటూ అన్నారం గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు జరిపే పోస్టుమార్టం నివేదిక, పూర్తి స్థాయి విచార ణలోనే అసలు నిజాలు బయటపడాల్సి ఉంది.

# 5జీతో విస్తరించనున్న బీఎస్ఎన్ఎల్ సేవలు

# చేవెళ్ల పార్లమెంట్ పరిధికి 7 కొత్త సెల్ టవర్లు

### రూ.14 కోట్లతో నిర్మాణం.. నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి చర్యలు

చేవెళ్ల, జూన్ 12(ప్రజాదర్బార్ ): చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలను విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఏడు కొత్త సెల్ టవర్ల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ టవర్ల నిర్మాణానికి సుమారు రూ.14 కోట్ల వ్యయం కానుందని అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి. భాస్కరరావు, బీఎస్ఎన్ఎల్ డీజీఎం అశోక్, లక్ష్మణ్‌కుమార్, గణేష్ తదితరులు ఎంపీతో సమావేశమై టవర్ల ఏర్పాటు, నెట్‌వర్క్ విస్తరణపై చర్చించారు. మంజూరైన టవర్లను త్వరితగతిన నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు.చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని మారుమూల గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్యలు తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక చర్యలు చేపట్టి కనెక్టివిటీ సమస్యలను పరిష్కరించాలని ఎంపీ అధికారులను కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన మొబైల్, ఇంటర్నెట్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తన



విజ్ఞప్తి మేరకు చేవెళ్ల పార్లమెంట్ పరిధికి ఏడు బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లను మంజూరు చేసిన కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సైండియా , బీఎస్ఎన్ఎల్ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ రత్నకుమార్, హైదరాబాద్ టెలికం అధికారులకు ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారుఅందుబాటులోకి వస్తే చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్, డేటా సేవలు మరింత మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# కనగర్తి పాఠశాలలో 'మన బడి--మన బాధ్యత'నిర్వహణ బిజెపి సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి

ఇల్లందకుంట ప్రతినిధి, జూన్ 13 (ప్రజా దర్బార్): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు, ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'మన బడి--మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా కనగర్తి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. బీజేపీ సీనియర్ నాయకుడు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల తరగతి గదులు, ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. గత విద్యా సంవత్సరంలో మాదిరిగానే ఈ ఏడాది కూడా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పదో తరగతి విద్యార్థులకు ఒకే రోజు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం




నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాసరెడ్డి, బండి సాంబరాజు, బచ్చల రాజమహేందర్, కంచం రాజయ్య, మట్ట అరవింద్ రెడ్డి, మాడిజోడి రవి, సామాను రామారావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి అండగా..

# నిమ్స్ వైద్య చికిత్సకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ఎల్వోసీ అందజేత...

నిజామాబాద్ జూన్ 13: ప్రజా దర్బార్ ప్రతినిధి: పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని, అవసరమైన వారికి నిమ్స్ లో ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఎల్వోసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. నగరంలోని గౌతం నగర్ కు చెందిన హేమగ్న మూత్ర పిండాల వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో నిమ్స్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో రూ.2.40 లక్షల ఎల్వోసీ అందజేశామన్నారు. పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను



కాపాడటమే తన లక్ష్యమన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రోగికి తక్షణ సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# నిర్మల్‌లో ఎల్‌వీ ప్రసాద్ కంటి పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



నిర్మల్, జూన్ 13(ప్రజాదర్బార్, ప్రతినిధి) ప్రజలకు నాణ్యమైన నేత్ర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నిర్మల్ పట్టణంలో ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ -- కూచాడి సత్యమ్మ ప్రకాశ్‌రావు కంటి పరీక్ష కేంద్రాన్ని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నిర్మల్‌లోనే కంటి పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. ఈ కేంద్రం ద్వారా ప్రారంభ దశలోనే కంటి సంబంధిత సమస్యలను గుర్తించి తగిన వైద్యం పొందవచ్చని తెలిపారు.క్లిష్టతరమైన నేత్ర సమస్యలు ఉన్నవారు హైదరాబాద్‌లోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి నిపుణుల సేవలను పొందేలా ఈ కేంద్రం వారధిగా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను చేరువ చేయడంలో ఇటువంటి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కూచాడి శ్రీహరి రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్, ఇతర ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ ఇన్చార్జ్ యారం శ్రీనివాస రెడ్డి

ప్రజాదర్బార్ హుజూర్నగర్ జూన్13 తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో జండా పండుగ కార్యక్రమంలో భాగంగా యారం శ్రీనివాసరెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ జెండాని ఆవిష్కరించారు. ుతీం పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కావాలని అనేక ఉద్యమాల ద్వారా సాధించుకున్న తెలంగాణ వాటి ఉద్యమ ఫలితాలు అనుగుణంగా నేడు తెలంగాణ ఉందా అని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు నిధులు నియామకాలు ఉద్దేశంగా ఏర్పడడం తెలంగాణ నేడు ఎక్కడ వేసిన గొంగళి అదే అక్కడ ఉన్నట్టుగా గత ప్రభుత్వాలు నేటి ప్రభుత్వాలు కూడా వ్యవహరిస్తున్నాయని వారి ధ్వజమెత్తారు. జూన్ నెల సగం అయిపోయినా కూడా రైతులకు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు ఇప్పటివరకు పూర్తిగా రైతులకు ఇంకా అమలు కాలేదని శ్రీనివాసరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. రైతులకు ఆన్‌లైన్ యాప్ ద్వారా ఎరువులు అందించడం బాధాకరమైందని, చాలా మంది రైతులకు స్మార్ట్‌ఫోన్, డిజిటల్ పరిజ్ఞానం లేదు అని , యాప్ ఆధారిత ఈ పద్ధతి వాస్తవ అవసరాలను తీర్చలేదని ఆయన గుర్తుచేశారు. రైతులకు సహాయపడే విధంగా మెరుగులను యాప్‌లోకే పరిమితం






చేయకుండా, నేరుగా, స్థానిక స్థాయిలో (గ్రామ స్థాయి కేంద్రాలు లేదా బ్యాంక్ శాఖల ద్వారా) తక్షణంగా అందించాలని ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మచ్చ వరలక్ష్మి, జి. విజయ్, సూర్యాపేట జిల్లా నాయకులు కెఎల్ఎన్ రావు, తుంగతుర్తి ఇన్చార్జ్ కృష్ణవేణి, నల్గొండ ఇన్చార్జి చక్ర రెడ్డి, హుజూర్నగర్ నుంచి తదితరు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి నరసన్న బాపు

## - ఆయన ప్రజాసేవ చిరస్మరణీయం ...మంత్రి జూపల్లి

నిర్మల్, జూన్ 13(ప్రజాదర్బార్, ప్రతినిధి) ప్రజాసేవను జీవిత ధ్యేయంగా చేసుకుని నిస్వార్థంగా పనిచేసిన మహానేత పొద్దుటూరి నర్సారెడ్డి (నర్సన్నబాపు) సేవలు చిరస్మరణీయమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న పి. నర్సారెడ్డి విగ్రహానికి శనివారం ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజాప్రతినిధిగా, మంత్రిగా నర్సారెడ్డి అందించిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా ఆయన ప్రజలకు విశిష్ట సేవలందించారని గుర్తు చేశారు. స్వర్ణ ప్రాజెక్టు, దోనిగాం ప్రాజెక్టు, నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉట్నూర్ ఐటీడీఏ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన కృషి చేశారని మంత్రి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జీవించిన ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి మంత్రి జూపల్లి



కృష్ణారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Sunday, June, 14, 2026

## మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్




నిర్మల్,జూన్ 13(ప్రజాదర్బార్, ప్రతినిధి) జిల్లాలో శనివారం నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. మంత్రి జూపల్లి కృష్ణారావు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ దేవీదాస్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో సమావేశమై జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

## చింతకాని నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన భారతీయ జనతా పార్టీ నాయకులు



ప్రజాదర్బార్ చింతకాని, జూన్ 13....(ప్రతినిధి): చింతకాని నూతన ఎస్సై గా జి.నరేష్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల బీజేపీ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైని శాలువాలతో సన్మానించి, పుష్ప గుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి మండలం ప్రధానకార్యదర్శులు ఇమ్మడి సత్యనారాయణ, గోదా మంగయ్య, సీనియర్ నాయకులు అనగాని రామారావు, కోరిపల్లి శీను, కొండ వెంకన్న, వలను కొండ నరసింహారావు, వేముల ఎల్లయ్య, బుర్ర శ్రీనివాస్ రావు, బక్క సత్యమూర్తి దీజీవీ నాయకులు సత్తెనపల్లి గోపి, ముంతా సిద్ధార్థ, చింతాల నరేష్ , తాతారావు చింతల కృష్ణ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ని కలిసిన ఉమ్మెంతల కృష్ణారెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో 13 జూన్ (ప్రజాదర్బార్):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ని వారి నివాసంలో ఉమ్మెంతల కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శనివారం హైదరాబాద్ లోని మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నివాసంలో కృష్ణారెడ్డి వారి కుమారునితో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో యువకులు ఈ విధంగా రాణించాలో తెలియపరిచిన యువ నాయకుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్ అథారిటీ చైర్మన్ గా ఉ ంటూ క్రీడలలో యువతీ యువకులకు మంచి సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. అదేవిధంగా రాజకీయంలో కూడా చురుకైన పాత్ర పోషించి మరిన్ని ఉన్నత స్థానాన్ని పొందాలని కోరారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

కొత్తపల్లి మండల్ జూన్ 13 ప్రజా దర్బార్ కొత్తపల్లి: మండలం అభివృద్ధి పనులకు గాను రూ,1 కోటి మంజూరైనట్లు దుప్పటి గట్టు మాజీ సర్పంచ్ వెంకట్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు కొత్తపల్లి మండలంలోని, దుప్పటి గట్టు, గ్రామ అభివృద్ధి లో భాగంగా 20 లక్షలు, అంగన్వాడి భవనానికి, 20, లక్షలు, సీసీ రోడ్ల కొరకు, 30 లక్షలు, అదేవిధంగా రెండు అంగన్వాడి భవనాలకు గ్రామపంచాయతీ భవనంతో పాటు పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు రహదారుల నిర్మాణం వంటి అభివృద్ధికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు,అల్లిపూర్ మాజీ సర్పంచ్ కొత్త మాలే రమేష్ రెడ్డి, నాయకులు ఉన్నారు,



# ఓటు చోరీ తోపాటు సీట్ చోరీ కూడా చేస్తున్న బిజెపి ప్రభుత్వం

### - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి



నిజామాబాద్ జూన్ 13: ప్రజాదర్బార్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణను జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. మీనాక్షి నటరాజన్ పైన తెలంగాణలో ఎలాంటి కేసులు లేవు కోర్టు నుండి ఇప్పటి వరకు ఎలాంటి నోటీసు కూడా వారికి అందలేదు ఎవరో ఇచ్చిన లెటర్ ఆధారంగా స్క్రూటినీ పేరుతో మీనాక్షి నటరాజన్ గారి నామినేషన్ తిరస్కరించడం సరైనది కాదు. మీనాక్షి నటరాజన్ పూర్తిగా గాందేయవాదంతో నడిచే వ్యక్తి. మేము గాంధీ ని చూడలేదు కానీ మేము చూసిన గాంధీతత్వం మొత్తం మీనాక్షి నటరాజ్ లో ఉంది. ఆమె తిన్న ప్లేటును ఆమెని కడుక్కుంటుంది. ఆమె టీ గ్లాసులు ఆమెనే డస్ట్ బిన్ లో వేస్తుంది. ఆమె యొక్క దుస్తులను కూడా వారే ఉతుక్కుంటారు. ఎప్పుడు కూడా ఐరన్ చేసిన బట్టలు వేసుకోలేదు. మీనాక్షి నటరాజన్ వ్యక్తిగతంగా ఎవరి గురించి కూడా మాట్లడే వ్యక్తి కాదు.ఆమె ఎల్లప్పుడూ పాలసీల విషయంపైనే మాట్లాడుతుంది. గతంలో ఇందిరా గాంధీ ఉన్నప్పుడు బిజెపికి వాజ్పేయి ,అద్వాని రెండే సీట్లు ఉండేవి మేము అనుకుంటే బీజేపీకి ఆ రెండు సీట్లు కూడా రాకుండా చేసి బిజెపిని శూన్యం చేసే వాళ్ళము. కానీ ఆ రోజు కాంగ్రెస్ పార్టీ పాలనలో తప్పొప్పులు చెప్పడానికి ప్రతిపక్షం ఉండాలనే ఆలోచనతో ఇందిరా గాంధీ బిజెపికి రెండు సీట్లలో సహరించడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుతం రాజ్యసభలో బిజెపికి ప్రతిపక్షంగా మీనాక్షి నటరాజ్యం ఉంటే ఆమె వ్యక్తిగతంగా మాట్లాడకుండా బీజేపీ చేసే పాలనలో తప్పులకు పరిష్కారాన్ని బీజేపీ కి తెలిపే విధంగా ఉండేవారు.బిజెపి అన్యాయంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ దాఖలను స్క్రూటినీ పేరుతో తొలగించడాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. నిజంగా వారు రాజ్యసభ సీటు కావాలని ఎ రోజు కోరుకోలేదు. కానీ రాహుల్ గాంధీ మీనాక్షి నటరాజన్ అటువంటి గాంధేయవాది రాజ్యసభలో ఉంటే బీజేపీ కి సలహాలు ఇస్తూనే కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండేవారు అని పెట్టడం జరిగింది. వారు గతంలో మధ్యప్రదేశ్ ఎంపీ గా చేయడం జరిగింది. దాని ద్వారా వారికి వచ్చే పెన్షన్ తో జీవనం గడుపుతున్నారు. వారు ఎక్కడికి వెళ్ళినా ట్రైన్లో వెళ్తారు ఎప్పుడూ కూడా ఇతరుల డబ్బుకు ఆశించారు. మాకు మధ్యప్రదేశ్ లో 62 ఎమ్మెల్యే స్థానాలు ఉన్నాయి. రాజ్యసభ సీటు గెలవడనికి 58 స్తనాలు అవసరం, అయిన మాకు 4 స్థానాలు ఎక్కువ ఉన్నాయి.అక్కడ మేము గెలుస్తున్నామని పథకం ప్రకారం తీసివేయడం జరిగింది. దీనిని దేశ ప్రజలు గమనిస్తున్నారు.రాబోయే రోజుల్లో బీజేపీకి బుద్ధి చెప్తారు. దీనికి మీరు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. 2029 లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. రాహుల్ గాంధీ గారు ప్రధాన మంత్రి అవుతారు. బీజేపీ చేస్తున్న కుట్రలను జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగ ఖండిస్తుంది అని, అదేవిధంగా జిల్లాలో బిజెపి నాయకులు మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత ఉంది అని రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు టవతీఅశ్రీఅఓవతీ యాప్ తొలగించాలని రైతులను రెచ్చగొడుతున్నారు. కానీ జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదు. ఈ ఖరీఫ్ పంటకు సుమారు 80,840 వేల మెట్రిక్ టన్నుల యూరియ అవసరం ఉండగా కేంద్రం నుండి వచ్చింది కేవలం 38 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. దానిని మేము 15 వేల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రైతులకు అందజేశాము. కేంద్రం ఏ విధంగా మాకు దశలవారీగా యూరియా పంపిస్తుందో అదే విధంగా దశలవారీగా రైతులకు అందిస్తున్నాము కేంద్రం ఒకేసారి ఈ పంటకు కావలసిన పూర్తి యూరియాను అందిస్తే మేము రైతులకు కూడా పూర్తి యూరియాను అందిస్తాము. జిల్లాలో ఫెర్టిలైజర్ యాప్ ద్వారా రైతులకు ఎకరం ఉన్నవారికి రెండు సంచులు ఒకే సారి ఇవ్వడం జరుగుతుంది.మూడు ఎకరాలు ఉన్నవారికి రెండు దశలలో ఇస్తున్నాము. ఐదు ఎకరాలు ఉన్నవారికి మూడు దశలలో మొదటి దశలో 40%, రెండవ దశలో 30%, మూడవ దశలో 30% ఇవ్వడం జరుగుతుంది.ఐదు ఎకరాల పైన ఉన్న రైతులకు నాలుగు దశలలో యూరియా అందించడం జరుగుతుంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. జిల్లాలో ఇంకా వరి నాట్లు ప్రారంభ దశలో ఉన్నాయి ఇప్పుడు పంటకు కావలసిన మొదటి దశ యూరియాను ఇప్పటికే అందించడం జరిగింది. దీని ద్వారా ఎక్కడ కూడా యూరియా దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం పగడ్బందీగా ప్రాణాలిక రూపొందించింది. రైతులకు అప్ అర్థం కాకుంటే ప్రతి విలేజ్ లో గ్రామ పంచాయతీలో వ్యవసాయ అధికారులు ూజుూ లు.. రైతుకు ఏవిధంగా యాప్ ఉపయోగించాలో వారు చెప్తున్నారు. మండల స్థాయిలో ఏవో ఉంటున్నారు. యూరియా అధికంగా వాడడం ద్వారా క్యాన్సర్ తో పాటు ఇతర రోగాలు వస్తుండడంతో వాటిని నివారించడానికి యూరియా వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల ద్వారా పంటలు పండించే విధంగా రైతును ప్రోత్సహిస్తున్నాము. . సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటకు ప్రస్తుతం మార్కెట్లో అధిక డిమాండ్ ఉంది భూములు కూడా సారవంతం అవుతుంది దీనిని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సేంద్రియ ఎరువు ద్వారా పండించిన రైతులు పంటలు పండించి అధిక లాభాలు పొందాలని ఆశిస్తున్నాము. యూరియా అధిక వాడకం ద్వారా పండించే పంటలు తినడం ద్వారా వచ్చే రోగాలను అరికట్టడానికి సేంద్రీయ ఎరువుల పంటలను తినాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. జిల్లా రైతులు యూరియా సరఫరా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.ఖరీఫ్ పంటకు కావలసిన యూరియా అందుబాటులో ఉంది.

# ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ విద్య నర్సరీ ఎల్కేజీ యూకేజీ తరగతులకు ప్రవేశం..!!

### -ఆట పాటలతో కూడిన విద్యా బోధనకు శ్రీకారం..!!-కార్పోరేటుకు దీటుగా ఆధునిక వసతుల కల్పన..!!- ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఒక ఇన్ స్ట్రక్టర్, ఆయాల నియామకం..!!



ప్రజా దర్బార్, మోతె, జూన్13:2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ,స్థానిక సంస్థల ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించేందుకు గాను ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్.నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో కొత్తగా 91ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. దీంతో గత సంవత్సరంలో ప్రారంభించిన 31 ప్రీ ప్రైమరీ స్కూళ్లతో కలుపుకొని జిల్లాలో మొత్తం 122 ప్రీ ప్రైమరీ పాఠశాలలు కానున్నాయి. ఈనెల 15వ తేదీ నుండి జిల్లాలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో టీ ప్రైమరీ విద్య మరింత అందుబాటులోకి రానున్నది. ఈ పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఒక ఇన్ స్ట్రక్చర్ మరియు ఆయాల నియామకానికి సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటన జారీ చేశారు. ఎంపిక ప్రక్రియ కూడా పూర్తి అవుతున్నది. ఎంపికైన స్పెషల్ టీచర్ కు నెలకు రూ.8000 ‘ ఆయాకు నెలకు రూ.6000 జీతం ఇవ్వనున్నారు. ఆయా పాఠశాలకు సంవత్సరానికి రూ.1.70 లక్షల నిధులు కేటాయించి ఇండోర్ ఔట్ డోర్ గేమ్స్ మెటీరియల్, ఫర్నిచర్, పెయింటింగ్స్ వంటి టిఎల్ఎం సమకూర్చనున్నారు. ఇవే కాకుండా స్పెషల్ బుక్స్, వర్క్ బుక్స్ నోట్ బుక్స్, యూనిఫామ్ ఉచితంగా ఇవ్వనున్నారు. 15న ప్రారంభం కానున్న నూతన విద్యా సంవత్సరం నుండి ఎంపిక చేయబడిన పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించారని ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లకు డీఈఓ లకు ఆదేశాలు జారీ చేసింది. మోతె మండలంలో మూడు పాఠశాలలు ప్రీ ప్రైమరీ స్కూల్ గా ఎంపికైనాయి. ప్రాథమిక పాఠశాలలు రావిపహాడ్, మోతె, నరసింహపురం పాఠశాలలు ఎంపిక కాగా. ఆయా, ఇన్ స్ట్రక్చర్ నియామక ప్రక్రియ జరుగుతుంది.. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు ఆటపాటలతో కూడిన ఉత్తమమైన విద్య అందుతుంది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ప్రాథమిక విద్య ప్రగతిలో మోతె మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుపుటకు కృషి చేయడం జరుగుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలకే పంపాలని మండల విద్యాధికారి కె.గోపాల్ రావు కోరారు.

## శనిత్రయోదశి సందర్భంగా నవగ్రహా పూజలు




కాళేశ్వరం, జూన్13, ప్రజాదర్బార్: శనిత్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో నవగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనీశ్వరుడి అనుగ్రహం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నవగ్రహ విగ్రహాలకు నూనె అభిషేకం, నల్ల నువ్వులు, నల్ల వస్త్రం సమర్పించారు. భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొని శని దోష నివారణ కోసం పూజలు చేశారు. శనిత్రయోదశి రోజున శనీశ్వరుడిని పూజిస్తే గ్రహ దోషాలు తొలగిపోతాయని, కష్టాలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో ఆలయం మొత్తం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. శనిత్రయోదశి ప్రతి నెలా కృష్ణపక్ష త్రయోదశి తిథి శనివారంతో కలిసి వస్తే నిర్వహిస్తారు. ఈ రోజున చేసే పూజకు విశేష ఫలితం ఉంటుందని పండితులు చెబుతున్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి కోస్గి సీఐ సైదులు

మద్దూర్ మండల్ జూన్ 13( ప్రజా దర్బార్)మద్దూరు: పోలీస్ స్టేషన్ పరిధిలో చాలా కాలంగా కోర్టులో పెండిగ్‌లో వున్న కేసుల పరిష్కారం కోసం కోస్గి కోర్టులో కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోస్గి సీఐ సైదులు ఒక ప్రకటనలో ప్రజలకు తెలిపారు. ఈ నెల 20వ తేది వరకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో కోస్గి, నారాయణపేట కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని. లోక్ అదాలత్ ద్వారా రాజి కుదుర్చుకుంటేనే రాజమార్గమని తెలిపి మరిన్ని వివరాలను లోకల్ పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా సిఐ సైదులు తెలిపారు.

## బండి వెంకటేశ్వర్లుకు చింతకాని మండలం మీడియా సభ్యులు ఘన నివాళులు ...




ప్రజాదర్బార్ చింతకాని, జూన్ 13.....(ప్రతినిధి):చింతకాని మండలం తిర్లాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు బండి రామారావు తండ్రి, దివంగత బండి వెంకటేశ్వర్లు గారి దశదిన ఖర్మ కార్యక్రమం శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చింతకాని మీడియా సభ్యులు అంబటి శాంతయ్య,శెట్టి సురేష్ , గడ్డం విజయ్, వేర్పుల కోటేశ్వరరావు, సందీప్ రెడ్డి,తిర్లాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తదితరులు బండి వెంకటేశ్వర్లు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, బండి వెంకటేశ్వర్లు గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గ్రామ అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ పలువురు నివాళులు అర్పించారు.

## బాసర ట్రిపుల్ ఐటీకి శాయంపేట విద్యార్థిని బాసని అన్విత ఎంపిక

శాయంపేట ప్రజాదర్బార్ జూన్ 13 : శాయంపేట మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థిని బాసని అన్విత బాసర ఆర్‌జీయూకేటీ (ట్రిపుల్ ఐటీ)లో ప్రవేశానికి ఎంపికై పాఠశాలకు, మండలానికి గర్వకారణంగా నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత తెలిపిన వివరాల ప్రకారం, ఇటీవల నిర్వహించిన పదో తరగతి వార్షిక పరీక్షల్లో అన్విత 560 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మండల స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకుంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బాసర ట్రిపుల్ ఐటీ ప్రవేశ ఫలితాల్లో ఆమె ఎంపిక కావడంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా విద్యార్థిని అన్వితను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఆమె కృషి, పట్టుదల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని సాధించిన ఈ విజయం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ఉ పాధ్యాయులు తెలిపారు.



# అన్నారం రైతు వేదికలో వైభవంగా కల్యాణలక్ష్మి, చెక్కుల పంపిణీ!



రామారెడ్డి, జూన్ 13 ( ప్రజాదర్బార్ ) :రామారెడ్డి మండలం, అన్నారం గ్రామంలో సంక్షేమ సంబరం అంబరాన్నంటింది. స్థానిక రైతు వేదిక ప్రాంగణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, లబ్ధిదారులకు, ఆడబిడ్డ ల కుటుంబాలకు కల్యాణలక్ష్మి చెక్కులను స్వహ స్తాలతో అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, నియోజ కవర్గ సమగ్ర వికాసానికి, పేదల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. పేద కుటుంబాలకు భరోసా.. ప్రభుత్వ బాధ్యత! అని అన్నారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లి ళ్ల భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అంది స్తున్న ఇటువంటి ఆర్థిక సహాయం ఎంతో మేలు చేకూరుస్తుందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి గ్రామస్తుడికి, ప్రతి అర్హుడికి ప్రభుత్వ లబ్ధి చేకూరాలనేదే మా అజెండా, అవసరంలో ఉ న్న కుటుంబాలను ఆదుకోవడం, వారి ముఖాల్లో ఆనందం చూడడం ప్రభుత్వ కనీస బాధ్యత అని ఆయన అన్నారు. కేవలం పథకాలు ప్రకటించడమే కాకుండా, అవి క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారు లకు అందుతున్నాయా లేదా అనే అంశంపై నిరంతరం పర్యవేక్షణ ఉ ంటుందని స్పష్టం చేశారు.?అధికారుల సమన్వయంతో పాలన వేగవంతం..రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాల దరఖాస్తుల ప్రక్రియను మరింత సులభతరం చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. స్థానిక రెవెన్యూ, మండల స్థాయి అధికారుల సమన్వయంతో అర్హులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, దళారీల ప్రమేయం లేకుండా పథకాలను వర్తింపజేసే పనిని మరింత వేగవంతం చేస్తామని ప్రజాప్రతినిధులకు, ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కా రంలో అధికారులు ముందంజలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఆనంద డోలికల్లో లబ్ధిదారులు...పెళ్లిళ్లు చేసి అప్పులపాల వుతున్న తరుణంలో, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందిన కల్యాణలక్ష్మి ఆర్థిక సాయం తమ కుటుం బాలకు కొండంత అండగా నిలిచిందని లబ్ధిదారు లు భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలియజేశారు.?తరలివచ్చిన అధికార యంత్రాంగం, నేతలు..రాజకీయాలకు అతీతం గా, పండగ వాతావర ణంలో సాగిన ఈ పంపిణీ మహోత్సవం లో మండల రథసారథులతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల తహసీల్దార్ ?ఉమాలత,మండల ప్రధాన కార్యదర్శి కొడగండ్ల రాజశేఖర్,మద్దికుంట గ్రామ సర్పంచ్ తాండ్ర మనీ ష-రామాస్వామి, ముత్యాల రాజు,ఎస్ఐ రాజశేఖ ర్, గ్రామస్తులు, బిజెపి ముఖ్య నాయకులు, కార్య కర్తలు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారు లు,మహిళలు పాల్గొన్నారు.

# నేడే దేవరకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ ప్రధాన ఉత్సవ కార్యక్రమం

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జూన్ 13 (ప్రజాదర్బార్) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలంలోని తుమ్మనిపేట గ్రామంలోదేవరకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నటుడు విజయ్ దేవరకొండ మరియు వారి కుటుంబ సభ్యులు అచ్చంపేట డివిజన్ పరిధిలోని ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు 9 మరియు 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ మరియు ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందజేయనున్నారు. ఈ కార్యక్రమం బల్మూరు మండలం, తుమ్మన్‌పేట గ్రామంలో ఉన్న విజయ దేవరకొండ వారి స్వగృహంలో నిర్వహించబడు తుం ది. ఈ సందర్భంగా అచ్చంపేట డివిజన్‌లోని 6 మండలాల నుండి మండల విద్యాధికారులు లిస్టులో ఉన్న 45 పాఠశాలల ప్రధానోపాధ్యా యులు మరియు మెరిట్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన 181 మంది విద్యార్థులు మరియు వారి తల్లి లేదా తండ్రి పాల్గొంటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా: అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ జిల్లా విద్యాధికారి కె రమేష్ కుమార్ తదితరులు హాజరు అవుతారని వారు తెలిపారు కార్యక్రమ వివరాలు తేదీ 14-06-2026 ఆదివారం ఉదయం 10:00 గంటలకు విజయ్ దేవరకొండ వారి స్వగ్రామంలో వారి ఇంటిలో ఈ కార్యక్రమం జరుగుతుందని మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు ఉంటాయని కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులు, వారి తల్లి లేదా తండ్రి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎం ఈ ఓ లకు లకు ప్రత్యేక ప్రవేశ పాస్‌లు జారీ చేయబడతాయి. పాస్ కలిగిన వారికే కార్యక్రమ ప్రాంగణంలో ప్రవేశం కల్పించబడుతుంది. అందరూ నిర్ణీత సమయానికి వేదికకు చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.

# బాసర త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన ఎక్సలెంట్ విద్యా కుసుమం

**-మాకు మేమే సాటి మాకు లేరు ఎవరు పోటీ -పోటీ పరీక్షలలో ముందువరుసలో ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు-మొన్న పాలిసెట్లో 72వ స్టేట్ ర్యాంక్ సాధించిన త్రిశాంత్ -నేడు త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన డి. షణ్ముఖ ప్రియా -విద్యార్థినిని సత్కరించి అభినందనలు తెలిపిన చైర్మన్ యూసఫ్ షరీఫ్**




పినపాక, జూన్ 13, ప్రజాదర్బార్: కృషితో నాస్తి దుర్భిక్షం అన్నట్లుగా.. విద్యార్థి పట్టుదల ఉపాధ్యాయుడి నాణ్యమైన బోధన ఈ రెండు కలిసిన వేళ లక్ష్యం తమ చెంతకు చేరుతుంది. దీనికి నిదర్శనమే ఎక్సలెంట్ భాషా హై స్కూల్ వ ప్రతి పోటీ పరీక్ష లోను మాకు మేమే సాటి మాకు లేరు ఎవరు పోటీ అని విజయాలను తమ ఖాతాలో వేసుకుంటున్న ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు. మొన్నటికి మొన్న పాలిసెట్లో త్రిశాంత్ స్టేట్ 72వ ర్యాంకు సాధించిన విషయం మరువక ముందే నేడు వెలువడిన త్రిబుల్ ఐటీ ఫలితాల్లో ఆర్ జి యు కె టి బాసరలో సీటు సాధించిన డి షణ్ముఖ ప్రియ. ఆమెను అభినందించి ఘనంగా సత్కరించిన ఎక్సలెంట్ భాషా హై స్కూల్ చైర్మన్ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఖాదర్, గబ్బర్, బండారు నరేంద్ర, ముక్కు వెంకట నర్సారెడ్డి , ప్రిన్సిపల్ అంకం సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాసర త్రిబుల్ ఐటీ లో సీటు కోసం రాష్ట్రం నలుమూలల నుండి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వేల సంఖ్యలో పోటీ పడుతుంటారు. కారణం ఒక్కసారి ఇందులో సీటు సాధిస్తే ఆరు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యాభ్యాసం పూర్తిచేసుకుని ఉద్యోగం సాధించే బయటికి వస్తారు అనేది అక్షర సత్యం. పినపాక మారుమూల ప్రాంతంలో బట్టి విధానానికి స్వస్తి పలుకుతూ ఎక్సలెంట్ భాషా హై స్కూల్ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు అనడానికి పోటీ పరీక్షల్లో వరస ఫలితాలే నిదర్శనం అనడంలో అతిశయోక్తి లేదు అని అన్నారు. ప్రతి పోటీ పరీక్షలో తమ విద్యార్థులను ముందు వరుసలో నిలబెడుతున్న ఎక్సలెంట్ భాషా హై స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు, పలువురు విద్యావంతులు ప్రశంసలజల్లు కురిపిస్తున్నారు.

# సూర్యాపేటలో టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు -సంఘం బలోపేతంతో సమస్యలపై పోరాటం



సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి (జూన్ 13): జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, కార్యదర్శి ముషం హరిప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నందిపాటి సైదులు ఆధ్వర్యంలో టీజీ 24 జిల్లా స్టాఫర్ జే.జంపయ్య(జేపీ), పలువురు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరగా, వారికి యూనియన్ సభ్యత్వం రసీదులు అందజేశారు. ఫెడరేషన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ,ఎన్నో ఏండ్లుగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక, కనీస వేతనం లేక అరకొర జీతాలతో కాలం వెళ్లదీస్తున్న జర్నలిస్టులు ఇకపై సమస్యల పరిష్కారానికి సమిష్టి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు కంటితుడుపు చర్యగా చర్యలు చేపట్టడమే తప్ప జర్నలిస్టులకు, భరోసా ఇవ్వలేక పోతున్నా యన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయిం చాలనిఅర్హులైన జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డుల మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటున్న వర్కింగ్ జర్నలిస్టులపై చిన్న చూపు తగదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుం దని వారు పేర్కొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ అక్కన్నపేటలో ఘనంగా 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమం



13 జూన్, (ప్రజా దర్బార్): ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం ప్రభుత్వ బడులలోనే పిల్లలను చేర్పిద్దాం భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు మరియు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు నేడు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని అక్కన్నపేట హైస్కూల్లో మండల అధ్యక్షులు స్వచ్ఛయి సేవా ఈ కార్యక్రమంలో భాగంగా, స్థానిక పాఠశాల ఆవరణలను, తరగతి గదులను స్వయంగా నాయకులు, కార్యకర్తలు మరియు విద్యాశాఖ సిబ్బంది కలిసి శుభ్రం చేశారు. నీటితో పాఠశాల వరండాలను కడిగి, పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలనే ఒకే ఒక సంకల్పంతో, ప్రేమతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ బడులలో ఎంతో ఉత్తమమైన, అర్హత కలిగిన ఉ పాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య అందుతుందని, ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వ, ఎంపీ గారి విద్యా సంస్కరణలుకేంద్ర ప్రభుత్వం మరియు ఎంపీ బండి సంజయ్ గారు ప్రభుత్వ విద్యా రంగానికి అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా వారు కొనియాడారుప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎంపిక చేసిన పాఠశాలలకు పీఎం శ్రీ' (గ్రావీ వా౦=×) పథకం కింద నిధులు మంజూరు చేయడం. 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ. విద్యార్థుల విద్యా అవసరాల కోసం'మోదీ కిట్లు'అందజేయడం. ప్రభుత్వ పాఠశాలల పురోగతికి మరియు ఈ స్వచ్ఛ పాఠశాల కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సహకరించిన విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రముఖులు, బిజెపి నాయకులు జనగామ వేణుగోపాలరావు కర్ణ కంటి నరేష్ వివిధ గ్రామాల, సర్పంచులు బోనగిరి మమత తిరుపతి కోహెడ సుజన్ కుమార్ . కొడముంజ బాలరాజు, వేల్పుగొండ కొమరమ్మ రవీందర్, జన్నె రవి, ఉపసర్పంచ్ బుచ్చమ్మ అర్జున్ నాయక్ ,చెరుకు సంపత్ మడక రవికుమార్ ,. నునావత్ మోహన్ నాయక్. గూగులోతు తిరుపతి, నాయక్. జంగపల్లి శ్రీనివాస్. లక్పత్ నాయక్. తీగల శ్రీనివాస్ గౌడ్ వేముల ప్రసాద్ ఇరుగు దిండ్ల రాజ్ కుమార్ , సందబోయిన కుమారస్వామి, .ఝఅనీతీవ సంతోష్ .సిరికొండ జగదీశ్వర చారి మోటే ఐలయ్య , బత్తినిజీవన్, తీగుల చంద్రం, కోమటి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్ ,గిరిమల రాజు, గంధం సాయిలు, కొలిపాక గట్టయ్య, దారుణ రాజు, శిర్రం రాజయ్య ,లింగాల ఎల్లయ్య, లింగాల యాదయ్య ,జిల్లా కనుకయ్య రాహుల్. సంజీవరెడ్డి ప్రభాకర్ రెడ్డి తిరుపతి ఆవుల కుమార్ గంగుల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చేతనైతే అభివృద్ధికి నిధులు తీసుకురండి.. అడ్డగోలు విమర్శలు మానుకోండి

**- బీజేపీ నాయకుల వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఘాటు స్పందన**



కొందుర్గు జూన్ 13(ప్రజాదర్బార్):-ఉమ్మడి కొందుర్గు మండల అభివృద్ధి, పాలమూరు ప్రాజెక్టుల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించేలా రాజకీయ విమర్శలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రవరం అంజిరెడ్డి, చేగూరి మహిపాల్ రెడ్డి, పొట్ట సత్యం బీజేపీ నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక పార్లమెంట్ సభ్యురాలిని ప్రశ్నించే ముందు ప్రజలకు చేసిన సేవలు, తీసుకొచ్చిన నిధులు, అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టత ఉండాలని అన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, మాటల కంటే చేతల్లో అభివృద్ధి చూపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు అంశంపై స్పందిస్తూ, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే 2013లో అప్పటి కాంగ్రెస్ నాయకురాలిగా ఉన్న డీకే అరుణమ్మ ప్రాజెక్టు కోసం నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం బీజేపీలో ఉన్న ఆమె పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించేందుకు ఎందుకు ప్రయత్నాలు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు సాధించిన నిధులు, బీజేపీలోకి వెళ్లిన తర్వాత ఎందుకు సాధ్యం కావడం లేదని వారు నిలదీశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, గత ప్రభుత్వం డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్న సమయంలో ఎందుకు తగిన సహకారం అందించలేదని ప్రశ్నించారు. "జాతీయ హోదా అంటే ఏమిటో ముందుగా బీజేపీ నాయకులు ప్రజలకు వివరించాలి. ప్రజా ప్రతినిధి ఎవరికైనా ప్రజల పట్ల జవాబుదారీతనం తప్పనిసరి" అని వారు అన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధ్యం కాదని చెప్పడం ప్రజలకు సరైన సమాధానం కాదని, ఈ విషయంలో బీజేపీ నాయకత్వం స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, కొందుర్గు మండలంపై తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రారంభించడం, మండలంలోని ప్రజల ఎన్నో ఏళ్ల సమస్యలకు పరిష్కారంగా వాగులపై హై లెవెల్ బ్రిడ్జిల మంజూరు వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే రాబోయే రోజుల్లో కొందుర్గు మండలంలో మరిన్ని అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు తెలిపారు. సుమారు రూ. 10 కోట్ల వ్యయంతో స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం, పేదలకు కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా హైమాస్ట్ లైట్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయడం, గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన నిధులు అందించడం జరుగుతోందని తెలిపారు. "ఒక పార్లమెంట్ సభ్యురాలిగా మా ప్రాంతానికి ఏం తీసుకొచ్చారో బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలి. అభివృద్ధిలో పోటీకి రండి.. ప్రజల కోసం పనిచేద్దాం. కానీ రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డగోలు విమర్శలు చేయడం మానుకోవాలి" అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఉమ్మడి కొందుర్గు మండలంలో రాబోయే రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే బలం : మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్.



పజాదర్బార్ నాగార్జున సాగర్ / పెద్దవూర జూన్ 13:- నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడం, అలాగే బిఎల్ఓ ల బాధ్యతలు, విధులపై స్పష్టత తీసుకురావడం లక్ష్యంగా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ లోని బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామాలలో విస్తృతంగా నిర్వహించి ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అలాగే ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా కృషి చేయాలని కోరారు. బూత్ స్థాయిలో ప్రతి ఒక్కరు చురుకుగా పనిచేసి ఓటరు జాబితాల సవరణ, పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా, 2026 జూన్ 16న హాలియా పట్టణం లోని లక్ష్మి నర్సింహా గార్డెన్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, వా×= ఓటరు నమోదు కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్,ఎస్ ప్రవీణ్ కుమార్ , మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ,ఎమ్మెల్సీ కోటి రెడ్డి , మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ముఖ్య అతిథులు గా హాజరుకానున్నారని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ టిఆర్ఎస్ ముఖ్య నాయకులు ,మాజీ కౌన్సిలర్లు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో పేర్లు
# నమోదు చేసే బాధ్యత బీఎల్ఏలదే

నిజాంసాగర్ (జుక్కల్) జూన్ 13,ప్రజాదర్బార్: ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసే బాధ్యత బీఎల్ఏలదేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. శనివారం బిచ్కుంద మండల కేంద్రంలోని బండయప్ప స్వామి ఫంక్షన్ హాల్ లో బూత్ లెవల్ ఏజెంట్ లతో శిక్షణ శిబిరం నిర్వహించారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు బీఎల్ఏలు, కాంగ్రెస్ కార్యకర్తల ప్రత్యేక శిక్షణా శిబిరానికి జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు,టీపీసీసీ జనరల్ సెక్రటరీ జుక్కల్ నియోజకవర్గ అబ్జర్వర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, బీఎల్ఏ మాస్టర్ ట్రైనర్ నవీన్ పెట్టం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి బూత్ లెవల్ ఏజెంట్ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ప్రతి బూత్ లో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల నమోదు చేయాలన్నారు. మార్పులు, చేర్పుల విషయంలో బీఎల్ ఏలు చురుకుగా పని చేయాలన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో



పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం, బిచ్కుంద,మద్నూర్ ఎఎంసి చైర్మన్ లు చికోటి మనోజ్ కుమార్, దొడ్ల కవిత ప్రభాకర్ రెడ్డి,ఐయిల్వార్ సౌజన్య రమేష్,మున్సిపాలిటీ చైర్ పర్సన్ సీమ రమేష్ షెట్కార్,వైస్ చైర్ పర్సన్ పడిగేల భాగ్యలక్ష్మి ప్రేమ్ సెట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్ రాం రెడ్డి,విఠల్ రెడ్డి, సాయ గౌడ్, రవీందర్ రెడ్డి, సాయిలు,గజానంద్ దేశాయ్, బీఎల్ఏలు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామానుజవరం
# ఇసుక ర్యాంపులో ఆంధ్రావాలా

- డీలిమిటేషన్ పేరుతో అక్రమ ఇసుక దందా - పదుల సంఖ్యలో జెసిబి లతో, వందల సంఖ్యల టిప్పర్లతో ఇసుక తరలింపు - తెలంగాణ సొమ్ము ఆంధ్రావాలా చేతికి -నిలువు దోపిడీకి గురవుతున్న తెలంగాణ వాసులు - జెసిబిలకు, టిప్పర్లకు సపరేట్గా డీజిల్ ట్యాంకర్ - చుట్టుపక్కల కనబడని టిఎండిసి అధికారులు - గోదావరికి మధ్యగా రహదారి - వేల సంఖ్యలో టిప్పర్ల ద్వారా గ్రావెల్ తరలించి రహదారి నిర్మాణం - మామూళ్ల మత్తులో మణుగూరు రెవెన్యూ అధికారులు - కలెక్టర్ సారూ తెలంగాణలో కాంట్రాక్టర్ లేరా....?

మణుగూరు, జూన్ 13, ప్రజాదర్బార్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా ఆంధ్రావాలా దోపిడికి తెలంగాణ ప్రజలు గురవుతూనే ఉన్నారు. 2014 ముందు నాలుగు కోట్ల మంది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి, కొన్ని వేల మంది తమ ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెడితే, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా తెలంగాణ ఇసుక ర్యాంపులలో ఆంధ్రావాలాలు తిష్టవేస్తున్నారు. తెలంగాణ ప్రజల సొమ్మును ఆంధ్రావాలాలు తమ రాష్ట్రానికి తరలించుకు వెళ్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రామానుజావరం ఇసుక ర్యాంపులో ఆంధ్ర వాళ్ళ చేతివాటం చూపిస్తున్నాడు. డీలిమిటేషన్ పేరుతో పదుల సంఖ్యలో జెసిబిలతో, వందల సంఖ్యల టిప్పర్లతో ఇసుక తరలిస్తున్నారు. రామానుజరం గ్రామం చుట్టూ ఇసుక కుప్పలు గుట్టలను తలపిస్తున్నాయి. జెసిపిలకు, టిప్పర్లకు ప్రత్యేకంగా డీజిల్ ట్యాంకర్ ను ఏర్పాటు చేశారంటే అతగాడు గోదావరి తల్లి గుండెలను ఎలా చీల్చుతున్నాడో అర్థం అవుతుంది. గోదావరిలో జెసిపి సహాయంతో మూడు నుండి నాలుగు మీటర్ల లోతు తీస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. ఇసుక ర్యాంపుకు దూరంగా టిఎండిసి అధికారులు ఉండటంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గోదావరి మధ్యగా రహదారి నిర్మాణం కోసం వేల సంఖ్యలో టిప్పర్ల



ద్వారా గ్రావెల్ తరలించి రహదారిని నిర్మించినా...మణుగూరు మండల రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తైనా చూడకపోవడం గమనార్హం. తెలంగాణ ఇసుక ర్యాంపులో ఆంధ్ర వాళ్ళ చేతిలో పెట్టడంతో జిల్లా కలెక్టర్ అంకిత్ పై రామానుజవరం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామానుజావరం చుట్టుపక్కల జెసిపిలు, టిప్పర్లు, లారీల మోత ఎక్కువైందని తెలిపారు. వేల సంఖ్యలో టిప్పర్లతో గ్రావెల్ తరలిస్తున్న అధికారులు మామూళ్ల మత్తులో మగ్గుతున్నారని, దీనిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు కి రాజ్యాధికార సమరభేరి ఆహ్వాన పత్రిక అందజేత...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 13 (ప్రజాదర్బార్) జూలై 5న భువనగిరిలో నిర్వహించ నున్న భారీ బహిరంగ సభ "రాజ్యాధికార సమరభేరి" ఆహ్వాన పత్రికను మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు కి పార్టీ నాయకులు అందజేశారు.ఈ సంద ర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్క చిరంజీవులు ని మర్యాద పూర్వకంగా కలిసి సభకు ఆహ్వా నించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ప్రభుత్వ పరిపాలనలో విశేష అనుభవం కలిగిన చిరంజీవులు గవారు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. పరిపాలనా రంగంలో ఆయన అందించిన సేవలు, సామాజిక అంశాలపై వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలు యువతకు మార్గద ర్శకంగా నిలుస్తున్నాయని కొనియా డారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజకీయ అధికారం దక్కాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "రాజ్యాధికార సమరభేరి" సభను విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ సుదర్శన్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్, రాష్ట్ర నాయకులు గిరగాని బిక్షపతి గౌడ్, అర్కటి శ్రీనిధి, రాజు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేయాలి.
## బిఆర్ఎస్,కాంగ్రెస్ పాలనలో కోట్ల రూపాయల ప్రజాధనం వృధా



కోదాడ,జూన్13(ప్రజాదర్బార్): కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను డ్రా లో కేటాయించిన లబ్ధిదారులకు తక్షణమే అందజేయాలని బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిజెపి సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు జల్లా జనార్ధన్ ఆధ్వర్యంలో ఆర్డీవో సూర్యనారాయణ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట ప్రజలను మోసం చేసిందని నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గడిచిన రెండున్నర ఏళ్లలో నిర్మాణం పూర్తిగా వచ్చిన ఇళ్ళను పేద ప్రజలకు అందజేయడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందన్నారు. రెండు ప్రభుత్వాల తీరుతో కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నేడు శిథిలావస్థకు చేరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది పేద ప్రజలు ఎండకు ఎండి వానకు తడుస్తూ దుర్భర జీవితం జీవిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కళ్ళు తెరచి అర్హులైన వారికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మునగాల శ్రీనివాస్, చిలుకూరి శ్రీను, గంగిరెడ్డి రాకేష్ రెడ్డి, పైడిమర్రి సతీష్, కనుమర్లపూడి శ్రీహరి, కుదుమూరి ఈశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 17 న మెగా జాబ్ మేళా..
## - నిరుద్యోగ యువతకు సువర్ణవకాశం - 70కి పైగా కంపెనీలు... వేలాది ఉద్యోగ అవకాశాలు - జిల్లా ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాథ్



- ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 13(ప్రజాదర్బార్): ములుగు జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించి వారి కుటుంబాల భవిష్యత్తును వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో జిల్లా పరిపాలన యంత్రాంగం కలిసికట్టుగా "మెగా జాబ్ మేళా -- 2026" జూన్ 17 న ఇంచెర్ల గ్రామం నందు గల ఎంఆర్ గార్డెన్/ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్నట్లు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఒక ప్రకటనలో తెలిపారు.

బుధవారం ఉదయం 9 గంటల నుండి నిర్వహించే ఈ మెగా జాబ్ మేళాకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, ఈ జాబ్ మేళా లో ఇంజినీరింగ్, టెక్నికల్, ఫార్మసీ, స్కిల్డ్ వర్క్ సర్వీస్ ఇతర పలు రంగాలకు సంబంధించిన ఉద్యోగాల కోసం నియామకాలు చేపడతారని తెలియజేసారు.హైదరాబాద్ వంటి మెట్రోపాలిటన్ సిటీ లోనే కాకుండా ప్రాంతీయ జిల్లాలలో సైతం అవకాశాన్ని బట్టి కంపెనీలు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. 7వ తరగతి ఉత్తీర్ణులై ,ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్, ఐటిఐ , డిప్లొమా, డిగ్రీ, సమాన అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అభ్యర్థులు తమతో పాటు ప్రస్తుత బయోడేటా,పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,విద్యార్హతల ధ్రువపత్రాలు ఆధార్ కార్డు, ఇతర అవసరమైన పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. గ్రామీణ యువత తమ ప్రతిభను చాటుకునేందుకు, మంచి ఉద్యోగాన్ని సాధించి కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకునేందుకు ఇది ఒక అరుదైన అవకాశం అని అధికారులు తెలిపారు.మరిన్ని వివరాల కోసం డీఎస్పీ ములుగు 8712670103, సీఐ ములుగు 8712670111 లను పై నంబర్లను సంప్రదించాలని తెలిపారు.ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ కోసం క్యూ ఆర్ కోడ్ ను ఉపయోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకించండి
## సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి

తొర్రూరు టౌన్ మహబూబాబాద్ జూన్ 14 (ప్రజాదర్బార్): భారత కమ్యూనిస్టు పార్టీ తొర్రూరు మండల కౌన్సిల్ సమావేశం కామ్రేడ్ గణపురం లక్ష్మణ అధ్యక్షతన లయన్స్ భవనంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బి.విజయ సారధి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలుగా కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి,ఈరోజు నెహ్రూ గతంలో ప్రధానమంత్రిగా చేసిన పని దినాములను, మోడీ ప్రభుత్వం దాటిపోయిందని చెప్పేసి సంబరాలు చేసుకుంటున్నారని... నిత్యవసర సరుకులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటు కుంటున్నాయని... ఈ విధంగా సామాన్య ప్రజల పైన అధిక భారం పడిందని... పేద ప్రజల నడ్డి విరుస్తున్నరన్నార న్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించి, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమా లు చేయబడతామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన కేంద్ర ప్రభుత్వ నిధులను రాకుండా చేస్తూ కేంద్రం వివక్షతకు పాల్పడుతుందని అన్నారు. కార్మికులు సాధించుకున్న కులం నేల రాస్తూ మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ చట్టాలను తీసుకొని వచ్చి కార్మిక వర్గాన్ని ఇబ్బందులకు గురిచేస్తుంది అని అన్నారు. రాబోయే రోజుల్లో మండలంలో పార్టీ విస్తృత పరిచి నూతన శాఖలు ఏర్పాటు




చేయాలని, మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ జాతాలు నిర్వహించి గ్రామాలలో ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు ఓమ బిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్, మండల సహాయ కార్యదర్శిపెరబోయిన కిరణ్, , బూర్గు యాదగిరి, మంగళపెల్లి మల్లయ్య, చంద్రయ్య, బొల్లు వెంకన్న, కసాని వెంకన్న , కోటగిరి కృష్ణ, వెంకన్న,కృష్ణమూర్తి, పసుల యాకయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# డీఎన్టీ హోదాపై పూసలసంఘం నేతల హర్షం

జిల్లాప్రతినిధి పెద్దపల్లి, జూన్13(ప్రజాదర్బార్): తెలంగాణ రాష్ట్రంలోని సంచార జాతుల సంక్షేమ చరిత్రలో నూతన అధ్యాయం ఆవిష్కృతమైందని, దశాబ్దాలుగా సామాజిక గుర్తింపు కోసం ఎదురుచూస్తున్న పూసల కులాన్ని డీనోటిఫైడ్ నోమాడిక్ ట్రైబ్స్ జాబితాలో చేరుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పూసల సంఘం నేతలు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి బసుస్టాండ్ వద్ద పూసల సంఘం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పూసల సంఘం రాష్ట్ర నాయకులు గుడ్ల సమ్మయ్య మాట్లాడుతూ, 30జనవరి 2026న బీసీ కమిషన్ సమగ్ర అధ్యయనం చేపట్టి, పూసల కులంతో సహా మొత్తం 51 కులాలను డీఎన్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి సిఫారసు చేసిందన్నారు. దీనితో మే 4న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదం తెలిపగా, తాజాగా అధికారిక గెజెట్ నోటిఫికేషన్ ప్రకటించిందని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఇకపై సామాజిక, విద్యా, ఆర్థిక రంగాల్లో సంచార జాతులు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని నాయకులు పేర్కొన్నారు.



సంక్షేమ పథకాలు ఇకపై మరింత సమర్థవంతంగా తమ వర్గాలకు అందుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూసల సంఘం రాష్ట్ర నాయకులు గుడ్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు పొదిల కుమారస్వామి, ఉపాధ్యక్షుడు పట్టెం నరసయ్య, ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి ప్రశాంత్, కోశాధికారి జగన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చేని కేశవులు, పట్టణ సంఘం అధ్యక్షుడు నాగిశెట్టి శ్రీనివాస్, కోనేటి శ్రీనివాస్, గుడ్ల దుర్గేశం, నాగిశెట్టి నాగేష్, గుడ్ల శ్రీనివాస్, ముద్రకోల తిరుపతి, ముద్రకోల రమేష్, చేని సాయి పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు-తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



కుల్కచర్ల,జూన్ 13(ప్రజాదర్బార్) గత రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని,శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యం కొనుగోలు అంశంపై పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి కొనుగోలు చేసిన తడిసిన ధాన్యం తరలించేందుకు లారీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రం నిర్వహకులకు సూచించారు. ఆయన వెంట వార్డు సభ్యులు, ఐకేపీ సెంటర్ ఇంచార్జి, డ్వాక్రా మహిళలు, రైతులు ఉన్నారు.

# మూతబడిన పాఠశాలకు పునర్జీవం..



తాడ్వాయ, జూన్ 13(ప్రజాదర్బార్): తాడ్వాయి మండలంలోని కన్నేపల్లి లో 15 సంవత్సరాలుగా మూతపడ్డ ప్రభుత్వ పాఠశాలను మంత్రి సీతక్క చొరవతో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి పునః ప్రారంభించారు పునర్జీవం పోసారు. జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తన సొంత ఖర్చులతో పాఠశాలకు కావాల్సిన ఫర్నిచర్ మౌలిక సౌకర్యాలు కల్పిస్తానని గ్రామ పాఠశాల విద్యార్థులకు వారి తల్లి తండ్రులకు హామీ ఇచ్చారు.అలాగే కన్నెపల్లి గ్రామంలోని సమస్యలను కూడా పరిష్కరిస్తామని గ్రామంలో ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని,రోడ్లు నిర్మిస్తున్నామని రానున్న రోజుల్లో మంత్రి సీతక్క సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. మంత్రి తన నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని కన్నేపల్లి గ్రామంలో పాఠశాల పునఃప్రమాణానికి మంత్రి సీతక్క చాలా కృషి చేశారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సకాలంలో నిర్వహించాలి



కుల్కచర్ల,జూన్ 13(ప్రజాదర్బార్) కోరింత దగ్గు,పోలియో,హెపటైటిస్,మీజిల్స్ సంబంధ వ్యాధి నిరోధక టీకాలు అన్నింటినీ సకాలం లో వేయాలని వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.సుధాకర్ లాల్ పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా వైద్యాధికారిగా విధులలో చేరిన తర్వాత కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని బొంరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం,శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆయన వెంట కుల్కచర్ల మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్,ఏఎన్ఎం సుజాత,ఆశ కార్యకర్త రాధ పాల్గొన్నారు.

## అనంతగిరి ఆలయంలో వైభవంగా అధికమాస యజ్ఞాలు



వికారాబాద్ జిల్లాప్రతినిధి, జూన్13(ప్రజాదర్బార్) వికారాబాద్ జిల్లా అనంతగిరిలోని ప్రసిద్ధ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో జరుగుతున్న అధికమాస యజ్ఞాల్లో భాగంగా శనివారం కృష్ణ యజ్ఞాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికమాసంలో నిర్వహించే యజ్ఞాలు విశేష ఫలప్రదమని, సర్వ శుభాలు కలిగిస్తాయని ఆలయ పురోహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ సర్పంచ్ పార్థసారథి, బీఆర్ఎస్ యువనేత కొప్పుల అనిల్ రెడ్డి, దోమ మండల మాజీ జెడ్పీటీసీ నాగిరెడ్డి పాల్గొన్నారు.

## మహాముత్తారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ.

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి జూన్ 13. భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ మహాముత్తారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, సీసీ కెమెరాల పనితీరు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శక పోలీసు సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.




# విద్య విధానాన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి అవగాహన

## ఆకుతోటపల్లి పూర్వ విద్యార్థుల సమ్మేళనం. చర్చ గోష్టి

ఆమనగల్ ప్రతినిధి జూన్ 13 ప్రజా దర్బార్ రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని ఆకుతోట పెల్లి జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థుల సంఖ్య క్షీణించడంతో ఆ గ్రామ సర్పంచ్ నేలపట్ల నరేందర్ రెడ్డి పూర్వ విద్యార్థుల యొక్క సలహా సూచనలు తీసుకుని స్కూల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి సంకల్పంతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగినది గత 1975 నుంచి 2026 వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులను సమీకరించుకొని ఆ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించుకొని గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులను ఏకం చేసి ప్రభుత్వ పాఠశాలకు ప్రైవేటు పాఠశాలకు యొక్క వ్యత్యాసం తెలియజేసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి గ్రామ యువకులు గ్రామ పెద్దల సహకారంతో మంచి సహృదయంతో ఏర్పాటు చేసినటువంటి పాఠశాల అభ్యున్నతి విద్యార్థుల యొక్క విద్యా విధానం లోటుపాట్లు తెలుసుకొని అన్ని రంగాల్లో ప్రైవేటు పాఠశాల కన్నా గీటుగా పాఠశాలను ఏర్పాటు చేయడానికి తన వంతు సహాయం కృషి చేయడానికి నేనున్నానని గ్రామ సర్పంచ్ నేలపట్ల నరేందర్ రెడ్డి అన్నారు. గ్రామం లో విద్యార్థులపై నమోదు చేసుకుని గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థుల పేర్లు నమోదు చేసుకొని ఎవరు ఎక్కడ విద్యాభ్యాసం చేయుచున్నారు అటువంటి విద్యార్థులను తల్లిదండ్రులతో కౌన్సిలింగ్ తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మాజీ జిల్లా పరిషత్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల సమ్మేలో తెలియజేశారు దూర ప్రదేశాల నుంచి వచ్చినటువంటి స్కూల్లో విద్యాభ్యాసం చేసి ఈ రంగాల్లో అభివృద్ధి చెందినటువంటి పూర్వ విద్యార్థులు సమ్మేళనం పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు అభిప్రాయాలు తెలియజేసిన విద్యార్థులను పాఠ్యాంశంలో డల్లుగా ఉన్న వాళ్లను ఎంపిక చేసుకుని వారి యొక్కమూల్యాంకనంమెరుగుపరచాలని తల్లిదండ్రుల యొక్క సహకారంతోనే స్కూలు అభివృద్ధి అవుతుందని ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక చొరవ తీసుకొని వారి యొక్క అభ్యాసం ఎలా



జరుగుతుందో అన్ని తెలుసుకొని విద్యాబుద్ధులు నేర్పాలని హాజరైనటువంటి వారు సభకు తెలియజేశారు పూర్వ విద్యార్థులు కరుణాకర్ రెడ్డి. సాయి టెస్ట్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం గతించిన వారికి ఇవ్వడం జరుగుతుందని వారు తెలియజేశారు సాయిప్రశాంత్రెడ్డి .శేఖర్ .బాబా .బుచ్చయ్య జి. రవి పాఠశాలలో విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన సభలో అవయమిచ్చారు అదేవిధంగా శ్రీశైలం వస్పరి , మరియు వట్టి కోట కృష్ణ ఎన్ కృష్ణారెడ్డి మాజీ సర్పంచి రామచంద్రయ్య. శేఖర్ కామాజి, ఎక్స్ ఎంపిటిసి రాములు. ప్రమోద్ కుమార్. పాలకమండలి ఉప సర్పంచ్ శ్రీనివాసులు. వార్డ్ మెంబర్లు వనం విజయ్. నరసింహ. సాజిద్. మాజీ తాసిల్దార్ రామచంద్రయ్య. కోసం మెంబర్లు జంగారెడ్డి గోవిందు కొండయ్య. గ్రామ సంఘం అధ్యక్షురాలు బాలమని టీఎస్ హెచ్ఎం చిలకమ్మా జడ్పిహెచ్ఎస్ చందులాల్ హెచ్ఎం. అనంతరెడ్డి. రవీందర్ రెడ్డి, శంకర్ నాయక్, ఎంపీ ఓ రవీందర్ రెడ్డి మహేశ్వరం. పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్. మల్లేష్ పూర్వ విద్యార్థులు కార్యక్రమానికి విచ్చేసినటువంటి వారికి భోజన విచారణ గావించారు పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం చర్చాగోష్టి అనేక అంశాలపై చర్చ తదుపరి సమావేశంలో అమలు అయ్యేటట్లు ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ ద్వారా స్కూళ్లను అభివృద్ధి చేయడానికి బీద పిల్లలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకోవడానికి తన వంతు బాధ్యతగా గ్రామ సర్పంచిగా త్రికరణ శుద్ధితో చేస్తానని వారు తెలిపారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

ప్రజాదర్బార్,కరీంనగర్ : మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆగారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని



తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ను అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయండి.. యుద్ధ ప్రాతిపదికన పనులన్నీ పూర్తి కావాలి..

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా


ప్రజాదర్బార్,కరీంనగర్ : కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన గేటు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, రోడ్లు–భవనాల శాఖ అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే అన్ని అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులు పూర్తవ్వాలని స్పష్టం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని హెలిప్యాడ్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఉండే రోడ్డు మార్గాన్ని పరిశీలించి, రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, ప్రోటోకాల్ ఏర్పాట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నరసింహాచారి, కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వహణలో నాణ్యతకు ప్రాధాన్యం

నంగునూరు,జూన్13(ప్రజా దర్బార్) మండల కేంద్రమైన నంగునూరుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి శనివారం రోజున నిర్వహించిన మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఎంఈవో పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి నంగునూరు, ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో నిర్వహించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నంగునూరు మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి సూచించారు. శనివారం నంగునూరులో నిర్వహించిన వంట నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధికి కీలకమని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. భోజనం తయారీలో పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తూ, నాణ్యమైన సరుకులను మాత్రమే వినియోగించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరుకు అనుగుణంగా ఆహార పదార్థాల వినియోగం, నిల్వల నిర్వహణలో పారదర్శకత ఉండాలని తెలిపారు. వంటశాలలు, భోజనశాలలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆహారం వడ్డించే సమయంలో కూడా జాగ్రత్తలు



తీసుకోవాలని చెప్పారు. భోజనం నాణ్యతపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఎంఈవో ఆదేశించారు. సమావేశంలో మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాలమాకుల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పోతి గంటి ప్రభాకర్ రావు సత్యనారాయణ టీ కనకయ్య మనీష్ కుమార్ సిఆర్పిలు పెంటయ్య మోహన్ బాబు రేణుక మరియు మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రకృతి బీభత్సానికి ఇల్లు కూలిపోయి నిరాశ్రయుడైన నిరుపేద గిరిజన కుటుంబం



కురవి మహబూబాబాద్ 13 జూన్ (ప్రజాదర్బార్): మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని పిల్లి గుండ్ల తండా గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం రాత్రి కురిసిన గాలి వాన కు రేకులు కూలి ఇంటిలోకి నీరు చేరి ఇంట్లో ఉన్న సామాన్లన్నీ తడిచి నిరాశ్రయులైన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గాలివాన బీభత్సానికి రేకులు కూలిపోవడంతో ప్రాణాలు కాపాడుకోవడానికి ఇల్లు వదిలి వెళ్లిపోవడంతో ఇంట్లో బియ్యం ఉప్పు పప్పులు అన్ని వానలో ధ్వంసం అయ్యాయని బాధితుడు రుణావత్ అర్జున రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ బానోత్ రమేష్ తమను ఆదుకోవాలని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ తమ ఇల్లు గాలి బిభత్సానికి కూలి పోవడంతో బయటకి పరుగులు తీసి ప్రాణాలు రక్షించుకున్నామని, రాత్రి పోరుగింటి ఇంటిలో తలదాచుకున్నామని లునావత్ అరుణ కన్నీటి పర్యంతం అయ్యారు. స్థానిక మండల అధికారులు ప్రభుత్వం నుండి సహాయం అందించేలా కృషిచేసి మాకు న్యాయం చేయాలని కోరారు.

## 108 సిబ్బంది నిజాయితీ, మృతురాలి బంగారు ఆభరణాలు పోలీసుల కి అప్పగింత



ప్రజాదర్బార్ నాగార్జునసాగర్ / (పెద్దవూర) జూన్ 13 :- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతురాలి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను నిజాయితీగా పోలీసులకు అందజేసిన నాగార్జునసాగర్ 108 ఈఎంటి గోవర్ధన్, పైలట్ రాజేష్ లు,నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పైలాన్ బైపాస్ రోడ్ లోని సమాధుల వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో (రెండు కార్లు ఎదురెదురుగా ఢీ కొట్టుకున్న ఘటనలో) మృతురాలి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను 108 అత్యవసర సేవల సిబ్బంది గమనించి ఆభరణాలను భద్రపరచి స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి ఆవరణలో డ్యూటీ డాక్టర్ చక్రవర్తి సమక్షంలో నాగార్జునసాగర్ టౌన్ ఎస్సై కే సతీష్ కు అందించారు. ఆపద సమయంలో ప్రాణాలు కాపాడటమే కాకుండా బాధితుల సొత్తుకు రక్షణగా నిలిచిన 108 సిబ్బంది నిజాయితీని స్థానిక టౌన్ ఎస్ఐ సతీష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ నగలను చట్టపరమైన ప్రక్రియ అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులు అందిస్తామని ఆయన తెలిపారు.నేటి సమాజంలో ఇటువంటి విలువలు కలిగిన సిబ్బంది ఉండటం గర్వకారణమని స్థానికులు 108 ఏంటి గోవర్ధన్, పైలెట్ రాజేష్ లను అభినందించారు.

## ఈనెల 15న సాయి గార్డెన్ లో దివంగుల జిల్లా స్థాయి ఆత్మీయ సమ్మేళన సభ

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జూన్ 13 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పక్కన గల సాయి గార్డెన్ లో ఈ నెల 15న సోమవారం నాడు ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహిస్తున్నట్లు నాగర్కర్నూల్ దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు నరందాస్ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మొల్గర పరుశరాములు లు తెలిపారు. ఈ ఆత్మీయ దివ్యాంగుల సమ్మేళనానికి రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ముఖ్య అతిథులుగా హాజరై దివ్యాంగుల సమస్యలపై మాట్లాడనున్నారని వారు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని తాలూకా,మండల, గ్రామస్థాయిలోని ప్రతి దివ్యాంగుడు సభలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో దివ్యాంగుల సమస్యలపై మండలం వారీగా సమీక్ష నిర్వహించి దివ్యాంగులకు అవసరమైన అన్ని రకాల న్యాయమైన కోరికలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు వారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూలు శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. హాజరయ్యే దివ్యాంగులు మరిన్ని వివరాలకు అధ్యక్షులు సెల్ 9885829837, ప్రధాన కార్యదర్శి సెల్ 9010717322లలో సంప్రదించాలని కోరారు.



# ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసేది కమ్యూనిస్టులే మతోన్మాదంపై పోరాటాలు ఉధృతం చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి




ప్రజాదర్బార్, కరీంనగర్ టౌన్ : ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని, దేశంలో మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. శనివారం రోజున పార్టీ జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రాభవన్లో పార్టీ జిల్లా స్థాయి క్యాడర్ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించారు. పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి పార్టీ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ క్లాసులకు ప్రిన్సిపల్ గా జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం వీరోచితంగా పోరాడింది కమ్యూనిస్టులేనని తెలిపారు . కాంగ్రెస్ కంటే ముందుగానే దేశానికి స్వరాజ్యం కావాలని బ్రిటిష్ రాజ్యం పోవాలని డిమాండ్ చేసింది కమ్యూనిస్టులేనన్నారు. భారత రాజకీయాలలో కమ్యూనిస్టులు లేని చరిత్ర లేదన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపింది కమ్యూనిస్టులేనన్నారు. ఆ పోరాటంలో పేద ప్రజలకు దున్నేవానికి భూమి అంటూ 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని గుర్తు చేశారు. నీతికి నిజాయితీకి మారుపేరుగా కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో సిపిఎం పాత్ర గణనీయమన్నారు. అతివాద మితవాద పెడధోరణిల నుండి కమ్యూనిస్టు ఉద్యమాన్ని రక్షించింది సిపిఎం పార్టీ మాత్రమే అన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన నాటి నుండి దేశం కోసం ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిందన్నారు . నేడు బూర్జువా, భూస్వామ్య ప్రభుత్వాలు కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ పారిశ్రామికవేత్తలకు మేలు కలిగిస్తున్నారని, పేద ప్రజల పైన అనేక భారాలు మోపుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగ రక్షణ నేడు కమ్యూనిస్టులపైనే ఉందన్నారు . మతం పేరుతో కులం పేరుతో దేశంలో విద్వేషాలను వైశ్యామ్యాలను బిజెపి పెంచి పోషిస్తున్నది అన్నారు. భారత లౌకిక రాజ్యాంగాన్ని మతరాజ్యాంగంగా మార్చే కుట్రతో బిజెపి పనిచేస్తుందన్నారు వామ పక్ష పార్టీలు ఈ కాలంలో మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాయని, నిరంతరం కార్మికులు రైతులు ఇతర కష్టజీవులు తమ జీవనోపాధిని ఆర్థిక హక్కులను కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం సహజ వనరులను,ప్రభుత్వ ఆస్తులను బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పగించేందుకు అనేక విధానాలను రూపొందించింది అన్నారు. నేషనల్ మోనిటేషన్ పైప్ లైన్, నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పైప్ లైన్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటివి పెద్ద కార్పొరేట్లకు వనరులను బదిలీ చేసేసాధనాలన్నారు ఐదు పెద్ద కార్పోరేట్లు అంబానీ, ఆదాని, టాటా, ఆదిత్య, బిర్లా భారతీయ టెలికాం నాన్ ఫైనాన్షియల్ సెక్టార్ ఆస్తుల్లో 20% కంటే ఎక్కువ ఆస్తులు కలిగి ఉన్నాయన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయి అన్నారు. దేశ జనాభాలో ఒక శాతం ఉన్న ధనవంతులు 40.1% సంపాదన కలిగి ఉన్నారన్నారు. వ్యవసాయరంగం సంక్షోభంలో ఉందని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయకపోవడం కాకుండా లాభదాయకమైన ఎంఎస్పీని అమలు చేయడం లేదన్నారు. గ్రామీణ నిజ వేతనాలు 0.4% తగ్గాయన్నారు. కార్మిక వర్గం కష్టపడి సంపాదించుకున్న హక్కులపై సమగ్ర దాడి జరుగుతుందన్నారు. హిందుత్వాన్ని రాష్ట్ర సిద్ధాంతం గా చేసి లౌకిక ప్రజాస్వామ్య రిపబ్లికలను హిందూ రాష్ట్రంగా మార్చే ప్రయత్నం కొనసాగుతుందన్నారూ. ఆదివాసుల పైన దాడులు పెరిగిపోయాయి అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు అనుసరించడం వల్ల పర్యావరణ నిబంధనలను తొలగించారన్నారు. వామపక్ష ఐక్యత ఉమ్మడి కార్యక్రమాలను బలోపేతం చేసి వామపక్ష, ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జాతీయ రాజకీయాల్లో వామపక్ష జోక్యం పెరిగితే మోడీ ప్రభుత్వం విభజన హానికర విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు బలపడతాయన్నారు. పార్టీ స్వతంత్ర బలాన్ని పెంచుకుంటూనే వామపక్ష ప్రజాతంత్ర ఐక్య సంఘటన నిర్మాణం కోసం కృషి చేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం రాజీలేని పోరాటాలు కొనసాగించా లన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి ధోపిడికి గురవుతున్న ప్రజలందరిని ఐక్యం చేసి, సంఘటిత, సమరశీల ఉద్యమాలు చేయాలనీ పిలుపునిచ్చారు. జూన్13,14 తేదీలలో పార్టీ జిల్లా క్యాడర్ రాజకీయ శిక్షణ తరగతులునిర్వహిస్తున్నామన్నారు. మొదటిరోజు వివిధ అంశాలపై గిట్ల ముకుంద రెడ్డి, వర్ణ వెంకట్ రెడ్డి, గుడి కందుల సత్యం క్లాస్లు బోధించార్లు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెలమారెడ్డి రాజిరెడ్డి,జి రాజేశం, డి నరేష్, జి రాజేశం, కొప్పుల శంకర్ జిల్లా నాయకులు తిప్పారపు సురేష్, గజ్జల శ్రీకాంత్,రాయి కంటి శ్రీనివాస్, కే అరవింద్, సూర్య, కనకం దుర్గాప్రసాద్ ,పుల్లెల మల్లయ్య, పున్నం రవి,జక్కుల రమేష్, కిషోర్, శ్రీలత, మానస, బి సంపత్ రావు, కుమార్, వినయ్, సాగర్, సతీష్, పిల్లి రవి, చక్రపాణి, సదానందం, రాజ్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం సాధ్యం

## -ఉద్యానవన అధికారి బి.రాము

కాల్వశ్రీరాంపూర్,జూన్13(ప్రజాదర్బార్):మండలంలోనిపెగడపల్లి,గంగారం, ఊషన్నపల్లి,పెద్దం పేట,ఆరెపల్లి,వందిళ్ల గ్రామాల్లోని పామాయిల్,జామ,కూరగాయల తోటలను మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి.రాము శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆయన,ఉద్యాన శాఖ ద్వారా పామాయిల్తో పాటు ఇతర ఉద్యాన పంటల సాగు,బిందు సేద్య పరికరాలపై ప్రభుత్వ రాయితీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఒక ఎకరంలో 50 నుంచి 57 పామాయిల్ మొక్కలు నాటుకోవచ్చని,పామాయిల్ పంటకు చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.ఒకసారి మొక్కలు నాటితే 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని చెప్పారు.నూనె గింజల పంటల్లో పామాయిల్ అధిక దిగుబడినిస్తుందని,ఎకరానికి సంవత్సరానికి సుమారు రూ.1.20 లక్షల వరకు ఆదాయం పొందవచ్చని వివరించారు.రైతులు ఉత్పత్తి చేసిన పామాయిల్ గెలలను కంపెనీలు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేసి,ఏడు రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాయని తెలిపారు.ప్రస్తుతం పామాయిల్ గెలల ధర మెట్రిక్ టన్నుకు రూ.23,852గా ఉందన్నారు.ఒక్కో మొక్కకు రూ.20 చొప్పున,ఎకరానికి రూ.1,140 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.పామాయిల్ పంట మూడున్నర సంవత్సరాల తర్వాత దిగుబడినిస్తుందని,మొక్కల మధ్య సుమారు 9 మీటర్ల దూరం ఉండటంతో ఖాళీ ప్రదేశంలో కూరగాయలు,పత్తి,మొక్కజొన్న,పసుపు



,అరటి,కోకో వంటి అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు.పామాయిల్ మొక్కలు నాటిన రైతులకు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి ఏడాది రూ.4,200 నగదు అందజేస్తున్నట్లు వెల్లడించారు.తెలంగాణ సూక్ష్మ సేద్య పథకం కింద ఎస్సీ,ఎస్టీ రైతులకు 90 శాతం,బీసీ రైతులకు 80 శాతం,ఓసీ రైతులకు 70 శాతం రాయితీతో బిందు సేద్య పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు.అలాగే ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల నారు,వెదురు మొక్కలను 100 శాతం రాయితీతో అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి గల రైతులు మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రామును సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిగ్నెట్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి మనోహర్,తిరుమల పామాయిల్ కంపెనీ ప్రతినిధి అజయ్తో పాటు జామ,బంతి,బొప్పాయి,పామాయిల్,కూరగాయల రైతులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులకు సమయానికి చికిత్స అందిస్తే ప్రాణాలు సురక్షితం

## -ట్రామా కేసుల్లో గోల్డెన్ అవర్ కీలకం.. --మెడికవర్ వైద్యులు రాజీవ్‌రెడ్డి, వేణుగోపాల్..

జిల్లాప్రతినిధి పెద్దపల్లి, జూన్13(ప్రజాదర్బార్): ట్రామా కేసుల్లో గోల్డెన్ అవర్ అత్యంత కీలకమని, రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని మెడికవర్ ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, ముఖ్యంగా యువత అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం అత్యంత అవసరమని చెప్పారు. ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంటను వైద్య రంగంలో 'గోల్డెన్ అవర్'గా పరిగణిస్తారని, ఈ సమయంలో సరైన చికిత్స అందితే మెదడు, వెన్నెముక, అంతర్గత అవయవాలకు జరిగిన నష్టాన్ని తగ్గించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు, వెన్నెముక దెబ్బతినడం, ఎముకలు విరగడం, అంతర్గత రక్తస్రావం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయని తెలిపారు. ప్రమాద స్థలంలో గుమిగూడే ప్రజలు వీడియోలు తీయడం కంటే బాధితుడిని రక్షించే దిశగా ముందుకు రావాలని కోరారు. ప్రమాదం తర్వాత కొంతమంది బాధితులు బయటకు బాగానే కనిపించినా లోపల మెదడు రక్తస్రావం వంటి తీవ్రమైన సమస్యలు ఉండే అవకాశం ఉందన్నారు. తలకు




బలమైన దెబ్బ తగిలినప్పుడు తలనొప్పి, వాంతులు, మూర్ఛ, స్పృహలో మార్పులు కనిపిస్తే వెంటనే న్యూరో వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక చికిత్సపై ప్రజలకు అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే వారిపై చట్టపరమైన ఇబ్బందులు ఉండవని, ప్రభుత్వం 'గుడ్ సమారిటన్' నిబంధనల ద్వారా రక్షణ కల్పిస్తోందని తెలిపారు. అందువల్ల ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి బాధితులను ఆసుపత్రికి చేర్చాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని వైద్యులు పేర్కొన్నారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో మార్కెటింగ్ అధికారి కోట కర్ణాకర్, బోంగోని హరీష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# గాలి-వాన బీభత్సం: నేలకొరిగిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు

## మామిడి రైతులకు భారీ నష్టం -- పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచివేత.

పుల్కల్, జూన్ 13 (ప్రజాదర్బార్): ఒక్కసారిగా గాలివాన బీభత్సం దీంతో భారీ వృక్షాలు సైతం నేలకొరిగాయి.పుల్కల్ మండలంలో శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో పాటు ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. గంటల వ్యవధిలోనే మండలంలోని పలు గ్రామాల్లో భారీ వృక్షాలు నేలకొరిగి, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.గాలి తీవ్రతకు దశాబ్దాల నాటి పెద్ద పెద్ద చెట్లు సైతం వేరుతో సహా కూలిపోయాయి. అనేక చోట్ల చెట్ల కొమ్మలు విరిగి రహదారులపై పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని గ్రామాల్లో చెట్లు విద్యుత్ తీగలపై పడటంతో వైర్లు తెగిపోయి, స్తంభాలు వంగిపోయాయి. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయి, ప్రజలు అంధకారంలో గడపాల్సిన ప్రభావంతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికే కోత దశలో ఉన్న మామిడి తోటల్లో పెద్దఎత్తున పండ్లు నేలరాలడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు తోటల్లో చెట్ల కొమ్మలు విరిగిపడటంతో దిగుబడిపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.రహదారుల వెంట ఉన్న చెట్లు, కొమ్మలు విరిగి పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో



వాహనాలు నిలిచిపోయిన పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ, గ్రామపంచాయతీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి రహదారులపై పడిన చెట్లను తొలగించే పనులు ప్రారంభించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.స్థానికులు మాత్రం ప్రతి ఏడాది వర్షాకాలంలో ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని, ప్రమాదకరంగా ఉన్న చెట్ల తొలగింపు, విద్యుత్ లైన్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

# సింగరేణి సంస్థ సర్వనాశనం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే..!

## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి జూన్ 13. సింగరేణిని సర్వనాశనం చేసిన వారే ఇప్పుడు దాని పరిరక్షకులుగా మాట్లాడటం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని భూపాలపల్లి గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.నిజాన్ని అబద్ధంగా,అబద్ధాన్ని నిజంగా మార్చే సంస్కృతి ఈ రాష్ట్రంలో ఒక్క కేసీఆర్ కుటుంబానికే అలవాటైందని ఘాటుగా విమర్శించారు. భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని ఆదాయ వనరుగా కాకుండా దోపిడీ కేంద్రంగా మార్చిందని ఆరోపించారు. అందినకాడికి దోచుకుని, ఇప్పుడు సింగరేణి కోసం ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మాట్లాడటం ప్రజలను మోసం చేసేప్రయత్నమేనన్నారు. భూపాలపల్లికి రావాల్సిన 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటును రాజకీయ ప్రయోజనాల కోసం యాదాద్రికి నాసిరకం సామగ్రి, అవినీతి నిర్మాణాలతో ప్లాంటును పనికిరాని స్థితికి చేర్చారని అన్నారు.అలాగే సింగరేణి పరిధిలోని ప్రజల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్ నిధులను సిద్దిపేట, హైదరాబాద్ వంటి ఇతర ప్రాంతాలకు తరలించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదా అని ప్రశ్నించారు. గనుల వల్ల ఇబ్బందులు పడుతున్న భూపాలపల్లి ప్రజలకు న్యాయం చేయకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం నిధులను మళ్లించారని ఆరోపించారు.మాజీ మంత్రి హరీష్ రావు భూపాలపల్లి పర్యటనలో సింగరేణిపై మాట్లాడడం విడ్డూరంగా ఉ



ందని ఎద్దేవా చేశారు. సింగరేణిని బలహీనపరిచిన వారే ఇప్పుడు దాని గురించి నీతులు చెప్పడం ప్రజలు గమనిస్తున్నారు అని వ్యాఖ్యానించారు.ప్రజల తీర్పును ఇంకా అర్థం చేసుకోని బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో రాష్ట్రాన్ని నష్టపరిచిన బీఆర్ఎస్‌కు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారని అన్నారు. అయినప్పటికీ తమ తప్పులను అంగీకరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,టౌన్ అధ్యక్షుడు దేవన్,కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీలో విజయవంతంగా ముగిసిన వామ్స్ 2026 అంతర్జాతీయ సదస్సు





నర్సాపూర్- జూన్ 13 ( ప్రజా దర్బార్ ) : నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు నిర్వహించిన 5వ ఐఈఈఈ వైర్లెస్, యాంటెన్నా అండ్ మైక్రోవేవ్ అంతర్జాతీయ సదస్సు ఐదు రోజుల పాటు విజయవంతంగా కొనసాగి శనివారం నాడు ముగిసింది. ఈ అంతర్జాతీయ సదస్సు లో శాస్త్రీయ పరిశోధనలు, పరిశ్రమ--విద్యా సంస్థల పరస్పర సహకారం, వృత్తిపరమైన అభివృద్ధి మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు వేదికగా నిలిచింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వామ్స్ సలహాదారు డా. సుధాకర్ రావు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ.. ఇంతటి చక్కని సదుపాయాలు మంచి ఆరోగ్యకరంగా పచ్చని వాతావరణంలో ఈ అంతర్జాతీయ సదస్సు జరిగేందుకు ప్రోత్సాహం సహాయ సదుపాయాలు కల్పించిన శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ కె వి విష్ణురాజుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వామ్స్ ప్రతిష్ఠాత్మక అవార్డులు వామ్స్ సదస్సులో అత్యున్నత గౌరవంగా భావించే డా. సుధాకర్ రావు స్పెషల్ రికగ్నిషన్ అవార్డు" ను రూ.1,00,000 నగదు బహుమతితో ప్రొఫెసర్ సమీర్ చక్రవర్తి వేదుల మరియు ప్రొఫెసర్ పి. సతీష్ రామచౌదరిలకు సంయుక్తంగా అందజేశారు. వామ్స్ సదస్సు అభివృద్ధికి మరియు ఇంజనీరింగ్ సమాజానికి వారు అందించిన విశేష సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. అదేవిధంగా, రూ.50,000 నగదు బహుమతితో కూడిన డా. సుధాకర్ రావు బెస్ట్ పేపర్ అవార్డు"ను అహ్మదాబాద్‌లోని ఇస్రో--స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ కు చెందిన శ్రీ రోహిత్ నంద్వానీ గారికి ఆయన అత్యుత్తమ పరిశోధన కృషికి గాను ప్రదానం చేశారు. ఈ సదస్సును విజయవంతం చేయడంలో డైరెక్టర్ డా. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపల్ డా. సంజయ్ దూబే, మేనేజర్ బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ దేశాల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, ప్రరిశ్రమ రంగ నిపుణులు, ప్రతిష్టాత్మకమైన విద్య సంస్థల అధ్యాపకులు విద్యార్థులు,ఇస్రో, సైన్స్ అండ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

# ముత్యంపేటలో బీజేపీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమం

మల్యాల/జూన్,13 (ప్రజా దర్బార్ ) మల్యాల మండల పరిధిలోని ముత్యంపేట స్థానిక పాఠశాలలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకుల ఆధ్వర్యంలో శనివారం 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చిన స్వచ్ఛ పాఠశాల స్ఫూర్తితో పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేసే ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. బీజేపీ స్థానిక నాయకులు మాట్లాడుతూ, రేపటి పౌరులైన విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం అందరి బాధ్యత అని అన్నారు.



# తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షుడికి ఆదివాసి నాయకుల ఘన సన్మానం

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్, జూన్ 13: ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న తుడుందెబ్బ సంస్థ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన కోట్నక విజయ్ కుమార్ను జైనూర్, సిర్పూర్(యు) మండలాల నాయకులు ఘన సన్మానం నిర్వహించారు. శనివారం ఆయన స్వగ్రామం ఇందనిలోని నివాసంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జైనూర్ మండల అధ్యక్షుడు మధురాజ్ మడవి మాట్లాడుతూ విజయ్ కుమార్ ఎన్నిక ఆదివాసి సమాజానికి గర్వకారణమని అన్నారు. అడవి హక్కుల చట్టం అమలు,పోడు భూముల సమస్యల పరిష్కారం, పేసా చట్టం అమలు, గ్రామసభల బలోపేతం వంటి అంశాల్లో ఆయన చేసిన సేవలు ఆదివాసుల్లో విశేష ఆదరణ పొందాయని పేర్కొన్నారు. జల్,జంగల్,జమీన్ హక్కుల సాధన కోసం ఆయన సాగిస్తున్న ఉద్యమాలు ఆదివాసుల ఆత్మగౌరవాన్ని మరింత బలోపేతం చేశాయని నాయకులు కొనియాడారు. ఆయన నాయకత్వం లో తుడుందెబ్బ సంస్థ దేశవ్యాప్తంగా ఆదివాసుల సమస్యల ను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి హక్కుల సాధనకు మరింత బలమైన వేదికగా



ఎదుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో సిర్పూర్ యు, జైనూర్ మండలాల నాయకులు ఆత్రం శంకర్, అర్క యోగేష్, రాజేందర్, అంకుష్,మెస్రం హనుమంత్ రావు, తదితరులున్నారు.

# బాల కార్మిక రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం




## -- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపు

కామారెడ్డి జూన్ (ప్రజాదర్బార్ ప్రతినిధి): "ప్రతి చిన్నారికి విద్య -- ప్రతి చిన్నారికి బాల్యం" అనే గొప్ప లక్ష్యాన్ని సాధించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాల కార్మిక నిర్మూలనపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కీలక సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా బాల కార్మిక నిర్మూలన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బాల్యం ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును కాపాడటం సమాజం యొక్క బాధ్యత అని స్పష్టం చేశారు. పిల్లలు పాఠశాలల్లో చదువుకుంటూ ఆరోగ్యకరమైన, సురక్షితమైన వాతావరణంలో పెరగాలని ఆయన తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ పిల్లల భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యకు దూరమయ్యే పిల్లలు జీవన అవకాశాలను కోల్పోతారని, ఇది సమాజ అభివృద్ధిపైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని చెప్పారు. అందుకే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కఠిన చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బాల కార్మికులను గుర్తించి వారిని పునరావాసం, విద్యా వ్యవస్థలోకి తిరిగి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. హోటళ్లు, దుకాణాలు, పరిశ్రమలు మరియు ఇతర వ్యాపార సంస్థల్లో బాల కార్మికులను నియమించకుండా కఠిన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పనులకు పంపకుండా తప్పనిసరిగా పాఠశాలలకు పంపాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. బాల కార్మిక నిర్మూలన ఒక ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజాప్రతినిధులు మరియు పౌర సమాజం అందరి సమిష్టి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. చివరగా "ప్రతి చిన్నారికి విద్య -- ప్రతి చిన్నారికి బాల్యం" అనే లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

# పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

## - రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా.

దండేపల్లి, జూన్ 13 (ప్రజా దర్బార్) : పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. దండేపల్లి పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించి, తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న సీపీ ముందుగా కార్యాలయ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ కౌంటర్, ఐటీ విభాగం పనితీరును అడిగి తెలుసుకుని, సిబ్బంది విధి నిర్వహణపై సమీక్ష జరిపారు.

తనిఖీల్లో భాగంగా దండేపల్లి ఎస్ఐ రాజవర్ధన్‌తో మాట్లాడి స్టేషన్ నిర్వహణ రికార్డులను, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న వివిధ కేసుల వివరాలను సీపీ పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, ఎలాంటి పెండింగ్‌లు లేకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇదే సమయంలో సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

పోలీస్ స్టేషన్‌లో పరిశుభ్రత, క్రమశిక్షణ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని, స్టేషన్‌ను వర్టికల్ వారీగా విభజించి సిబ్బందికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని సూచించారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన క్రైమ్ వాహనాలు, కేసు ప్రాపర్టీ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వాటి భద్రతపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని







ఆదేశించారు. సమాజంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సరే కఠినంగా వ్యవహరించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడి పట్ల మర్యాదగా ప్రవర్తించి, వారికి త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని సీపీ అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం.



## - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

దండేపల్లి, జూన్ 13(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలం గూడెం శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయాన్ని అధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. రూ. 70 కోట్లతో ఆలయ పునః నిర్మాణ పనులకు మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, స్థానిక శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్ రావులతో కలిసి శనివారం ఆలయ ప్రాంగణంలో శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనకు వచ్చిన ఉప ముఖ్య మంత్రి, మంత్రులకు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ,రామగుండం సిపి అంబార్ కిషోర్ జా,మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్,అదనపు కలెక్టర్లు రాములు,చంద్రయ్యలు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. శంకుస్థాపన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని దక్షిణ కాశీగా భక్తులు కొలుస్తారని, ఈ క్షేత్రాన్ని రాష్ట్రంలోనే అగ్రగామి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. కేటాయించిన రూ. 70కోట్ల నిధులతో పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆధ్యాత్మికతతో పాటు స్థానిక ప్రాంతాల అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని, భక్తులకు ఎలాంటి లోటు లేకుండా గూడెం క్షేత్రాన్ని సకల వసతులతో అద్భుతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి 2016 కోట్లు మంజూరు చేసిందని, రాబోయే గోదావరి పుష్కరాల కోసం రూ. వేయ్యి కోట్లు కేటాయించి ఘాట్లు,భక్తుల సౌకర్యాలు నిర్మిస్తామని వెల్లడించారు. గూడెం ఆలయ అభివృద్ధికి భారీనిధులు కేటాయించాలని పిప్రి సభలో స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరగా 36 రోజుల్లోనే నిధులు మంజూరు చేయడంతో పాటుగా శంకుస్థాపన కూడా చేసుకున్నామని గుర్తు చేశారు. అనంతరం సత్య నారాయణ స్వామి ఆలయంలో ఉప ముఖ్యమంత్రి, మంత్రులు పూజలు చేయగా వారికి ఆలయ ఇవో శ్రీనివాస్, అర్చకులు పూర్ణకుంభం తో ఘనస్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన అర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి, రామ గుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్,డిఆర్డిఏ కిషన్, తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, ఎంపీడీవో జాగర్లమూడి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గడ్డం త్రిమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రామానుజవరం ఇసుక ర్యాంపులో ఆంధ్రావాలా

- డీలిమిటేషన్ పేరుతో అక్రమ ఇసుక దందా
- పదుల సంఖ్యలో జెసిబి లతో, వందల సంఖ్యల టిప్పర్లతో ఇసుక తరలింపు
- తెలంగాణ సొమ్ము ఆంధ్రావాలా చేతికి
- నిలువు దోపిడీకి గురవుతున్న తెలంగాణ వాసులు
- జెసిబిలకు, టిప్పర్లకు సపరేట్గా డీజిల్ ట్యాంకర్
- చుట్టుపక్కల కనబడని టిఎండిసి అధికారులు
- గోదావరికి మధ్యగా రహదారి
- వేల సంఖ్యలో టిప్పర్ల ద్వారా గ్రావెల్ తరలించి రహదారి నిర్మాణం
- మామూళ్ల మత్తులో మణుగూరు రెవెన్యూ అధికారులు
- కలెక్టర్ సారూ తెలంగాణలో కాంట్రాక్టర్ లేరా....?






మణుగూరు, జూన్ 13, ప్రజాదర్బార్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా ఆంధ్రావాలా దోపిడికి తెలంగాణ ప్రజలు గురవుతూనే ఉన్నారు. 2014 ముందు నాలుగు కోట్ల మంది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి, కొన్ని వేల మంది తమ ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెడితే, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా తెలంగాణ ఇసుక ర్యాంపులలో ఆంధ్రావాలాలు తిష్టవేస్తున్నారు. తెలంగాణ ప్రజల సొమ్మును ఆంధ్రావాలాలు తమ రాష్ట్రానికి తరలించుకు వెళ్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రామానుజావరం ఇసుక ర్యాంపులో ఆంధ్ర వాళ్ళ చేతివాటం చూపిస్తున్నాడు. డీలిమిటేషన్ పేరుతో పదుల సంఖ్యలో జెసిబిలతో, వందల సంఖ్యల టిప్పర్లతో ఇసుక తరలిస్తున్నారు. రామానుజరం గ్రామం చుట్టూ ఇసుక కుప్పలు గుట్టలను తలపిస్తున్నాయి. జెసిపిలకు, టిప్పర్లకు ప్రత్యేకంగా డీజిల్ ట్యాంకర్ ను ఏర్పాటు చేశారంటే అతగాడు గోదావరి తల్లి గుండెలను ఎలా చీల్చుతున్నాడో అర్థం అవుతుంది. గోదావరిలో జెసిపి సహాయంతో మూడు నుండి నాలుగు మీటర్ల లోతు తీస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. ఇసుక ర్యాంపుకు దూరంగా టిఎండిసి అధికారులు ఉండటంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గోదావరి మధ్యగా రహదారి నిర్మాణం కోసం వేల సంఖ్యలో టిప్పర్ల ద్వారా గ్రావెల్ తరలించి రహదారిని నిర్మించినా...మణుగూరు మండల రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తైనా చూడకపోవడం గమనార్హం. తెలంగాణ ఇసుక ర్యాంపులో ఆంధ్ర వాళ్ళ చేతిలో పెట్టడంతో జిల్లా కలెక్టర్ అంకిత్ పై రామానుజవరం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామానుజావరం చుట్టుపక్కల జెసిపిలు, టిప్పర్లు, లారీల మోత ఎక్కువైందని తెలిపారు. వేల సంఖ్యలో టిప్పర్లతో గ్రావెల్ తరలిస్తున్న అధికారులు మామూళ్ల మత్తులో మగ్గుతున్నారని, దీనిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు...

ప్రజా దర్బార్ బిజిన పల్లి జూన్ 13: శ్రీ విశ్వవసు సంవత్సరం పుష్య మాసం శుక్లపక్షం సప్త,అష్టమి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహ దోష నివారణకు స్వామి వారికి తిలతైలా అభిషేకలు భక్తితో వైభవంగా జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శనీశ్వర స్వామి జన్మ నక్షత్రం పుష్యమి కావడంతో ఈ పుష్య మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయనఅన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా, గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు ఈ పుష్య మాసంలో జనవరి నెలలో 3,10,17 తేదీలలో శనివారాలు వస్తాయని, అదేవిధంగా పుష్యమి నక్షత్రం ఉన్న రోజు, అమావాస్య రోజు స్వామివారిని కోలవడం ఇంకా విశేష ఫలితం అని, స్వామివారిని ఇష్టమైన నువ్వుల నూనె,నువ్వులు బెల్లము,జమ్మి ఆకు,నల్లని వస్త్రాలు,నీలిరంగు జిల్లేడు పూలతో పూజించడంతో, దానం చేయడంతో స్వామివారి అనుగ్రహం ప్రాప్తిస్తుందని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ



ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# అధికమాసం సందర్భంగా వాసవి మాతకు 33 రకాల నైవేద్యాలతో ప్రత్యేక పూజలు

పెంచికల్‌పేట్, జూన్ 13, ప్రజాదర్బార్ : అధికమాసం పురస్కరించుకుని పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని కోదండ రామాలయం మరియు శివాలయంలో ఆర్యవైశ్య మండల సంఘం, గ్రామ సంఘం ఆధ్వర్యంలో వాసవి మాతకు విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 33 రకాల నైవేద్యాలను సమర్పించి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక వాయనం అందించారు. అధికమాసం సందర్భంగా జరిగిన ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వాసవి మాత ఆశీస్సులు పొందారు. కార్యక్రమం భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పెంచికల్ పేట్ ఆర్యవైశ్య మండల మహిళ అధ్యక్షురాలు చిలువేరిశారద, కోశాధి కారి పుల్లూరు వనిత, సంజీవనగర్ ఆర్యవైశ్య గ్రామ అధ్యక్షురాలు రావుల ఉదయశ్రీ మరియు పలువురు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.



# "ఆపరేషన్ కవచ్" తో గంటల్లోనే చోరీ కేసు ఛేదించిన పోలీసులు




ప్రజాదర్బార్ జూన్ 13 (కామారెడ్డి జిల్లా ప్రతినిధి ) కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో జరిగిన ఇంటి చోరీ కేసును పోలీసులు కేవలం కొన్ని గంటల్లోనే ఛేదించారు. "ఆపరేషన్ కవచ్" మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ సమన్వయంతో నిందితుడిని అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

వివరాల్లోకి వెళితే, 11.06.2026 రాత్రి లింగాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి తన ఇంటికి తాళం వేసి ఇంటి ముందు నిద్రపోయాడు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి మొబైల్ ఫోన్ మరియు రూ. 2,500 నగదును దొంగిలించాడు. మరుసటి రోజు ఉదయం ఇంట్లో శబ్దం వినిపించడంతో యజమాని లోపలికి వెళ్లి చూసేసరికి దొంగ పరారైనట్లు గుర్తించాడు. వెంటనే బాధితుడు డయల్-100కు సమాచారం అందించగా, దొంగ వేసుకున్న దుస్తుల వివరాలు సహా కీలక సమాచారం పోలీసులకు చేరింది. దీంతో జిల్లా కంట్రోల్ రూమ్ వెంటనే స్పందించి అన్ని పోలీస్ స్టేషన్లు, పెట్రోలింగ్ బృందాలు మరియు "ఆపరేషన్ కవచ్" టీమ్‌లకు అలర్ట్ జారీ చేసింది. లింగాపూర్--కామారెడ్డి మార్గంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద పోలీసులు కఠిన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, అతనే చోరీ చేసినట్లు అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి చోరీకి గురైన మొబైల్ ఫోన్, నగదు స్వాధీనం చేసుకున్నారు. అతన్ని రాథోడ్ బొజ్జ (45)గా గుర్తించారు. ఇతనిపై గతంలో కూడా పలు దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. ఈ ఆపరేషన్‌లో సమర్థవంతంగా స్పందించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ అభినందించి నగదు రివార్డులు అందజేశారు. "ఆపరేషన్ కవచ్" ద్వారా నేరాల నియంత్రణలో వేగవంతమైన ఫలితాలు సాధ్యమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనతో జిల్లా పోలీసుల వేగవంతమైన స్పందన, సమన్వయం మరోసారి ప్రశంసలు అందుకుంది.

# మోదీ నాయకత్వంలో.. 12 ఏండ్ల సుపరిపాలన

**– బిజెపి ప్రభుత్వానికే తెలంగాణ ప్రజల మద్దతు**
**– మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్**



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 13 (ప్రజాదర్బార్): ములుగు జిల్లా కేంద్రంలోని రాయల్ ప్లాజాలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన పై జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి కొండేటి శ్రీధర్ మాజీ శాసనసభ్యులు హాజరై మాట్లాడారు. దేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని సంవత్సరాలు పరిపాలించినా దేశంలో అభివృద్ధి జరగలేదని అన్నారు. 12 సంవత్సరాల సుపరిపాలనలో నరేంద్ర మోడీ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.
ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న 370 ఆర్టికల్ రామమందిర నిర్మాణం కామన్ సివిల్ కోడ్ ట్రిపుల్ తలాక్ వంటి ఎన్నో బృహత్తర సమస్యలకు పరిష్కారం లభించింది కేవలం నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వం ద్వారానే జరిగిందని,దేశంలో అనేక నేషనల్ హైవేస్, విమానాశ్రయాలు, బుల్లెట్ ట్రైన్స్ ఆధునీకరణ, సామాన్యులకు అందుబాటులో డిజిటల్ పేమెంట్ ద్వారా ప్రపంచంలోనే అగ్రగామిగా భారతదేశాన్ని నిలబెట్టిన నిలబెట్టిన ఘన ప్రియతమ మోడీకే దక్కుతుందని తెలిపారు. ప్రపంచ దేశాలు మోడీ ముందు మోకరిల్లుతున్నాయని యుద్ధం సమయంలో భారతీయులను క్షేమంగా తీసుకువచ్చిన ఘనత మోడీకే దక్కుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో బిజెపి లేకున్నా కేంద్రం నుండి ఎన్నో నిధులను ఇచ్చి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నరేంద్ర మోడీ దోహదపడ్డారని అన్నారు. ములుగు ఏజెన్సీ ప్రాంతానికి గిరిజన విశ్వవిద్యాలయంతో పాటు ప్రపంచ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి గుర్తింపు, ప్రసాదం స్కీమ్ అభినందనీయమన్నారు.
ఉమ్మడి వరంగల్ జిల్లాలో కోచ్ ఫ్యాక్టరీ రైల్వే స్టేషన్ అభివృద్ధి ఎన్నో అభివృద్ధి పదాలను అందించిన మహా నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. నాలుగోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయమని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఈ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి అధికారం,ప్రజల మద్దతు బిజెపికే అని. అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య జవహర్లాల్, అజ్మీర కృష్ణవేణి నాయక్, రాష్ట్ర నాయకులు భూక్య రాజు నాయక్, ఉపాధ్యక్షుడు, జింకల కృష్ణాకర్ రావు, అల్లె శోభన్, జిల్లా నాయకులు సూర్యదేవర విశ్వనాథ్, గంగిశెట్టి రాజకుమార్, కన్నోజు సునీల్ కుమార్, దొంతి రెడ్డి రవి రెడ్డి, కారుపోతుల యాదగిరి గౌడ్, దండిగా వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు, ఉమ్మడి రాకేష్ యాదవ్ మండల అధ్యక్షుడు రాయచ నాగరాజు, బైకని మహేందర్, పైడాకుల మల్లేష్ యాదవ్, మమన్ యాదవ్, రవితేజ, పవన్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ మహిళా భవనాలకు శంకుస్థాపన



హసన్ పర్తి ప్రజాధర్బార్ , జూన్ 13: గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారత ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని అనంతసాగర్,జయగిరి, అర్వపల్లి, సీతంపేట, గ్రామంలో వివో భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం అనంతసాగర్ గ్రామం లో నూతనంగా నిర్మించిన వివో భవనాన్ని ప్రారంభించి, గ్రామపంచా యతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు, సమాజానికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళల సంఘాలకు శాశ్వత వేదికగా వివో భవనాలు ఉపయోగపడతాయని, సంఘాల సమావేశాలు, పొదుపు కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు ఈ భవనాలు కేంద్ర బిందువుగా మారనున్నాయని తెలిపారు.. మహిళా సంఘాలు బలోపేతం కావడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టం అవుతుందని, మహిళల సాధికారతే కుటుంబాలు, గ్రామాలు, రాష్ట్ర అభివృద్ధికి మూలస్తంభమని ఆయన పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలద్వారా వేలాది మంది మహిళ లు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు పొందుతున్నా రని, ప్రభుత్వం వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబా టులోకి వస్తాయని తెలిపారు.గ్రామ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం,గ్రామస్థుల సమస్యలను స్థానికంగానే పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాల అమలును సమర్థవంతంగా నిర్వహించడం కోసం ఆధునిక సదుపాయాలతో గ్రామపంచాయతీ భవనాలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు, గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోందని, రహదారులు, తాగునీరు, విద్యుత్,విద్య, ఆరోగ్య రంగాలతో పాటు మహిళా సాధికా రత, గ్రామీణ పరిపాలన బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు,గ్రామాల అభివృద్ధి కేవలం భవనాల నిర్మాణంతో ముగిసి పోదని, వాటిని ప్రజలకు ఉపయోగపడేలా సద్వినియోగం చేయడం కూడా అందరి బాధ్యత అనిఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమా ల్లో ప్రజలు భాగస్వాములు కావాలని, మహిళా సంఘాలు మరింత చైతన్యంతో ముందుకు సాగి గ్రామాభివృద్ధి లో కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు,

# విందు పేరుతో దౌర్జన్యం.. ఇద్దరి అరెస్ట్



హసన్‌పర్తి(ప్రజాదర్బార్)జూన్ 13: వివాహం చేసుకున్నందుకు విందు ఇవ్వాలని పట్టుబట్టి ఓ యువకుడిపై దౌర్జన్యానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను హసన్‌పర్తి పోలీసులు అరెస్ట్ చేసి కారాగారానికి తరలించారు. పెంబర్తికి చెందిన ఇనుగాల కల్యాన్ రెడ్డి ఈ నెల తొమ్మిదో తేదీ సాయంత్రం ముచ్చర్ల శివారులోని వరి మిల్లు వద్ద ఉండగా.. ముచ్చర్లకు చెందిన మట్టెడ సంతోష్, గుండ్ల సింగారానికి చెందిన నక్క రాము అతడిని అడ్డగించారు. పెళ్లి చేసుకున్నందున ఐదు వందల రూపాయలు ఇవ్వాలని బెదిరించారు. అందుకు నిరాకరించిన కల్యాన్ రెడ్డిపై దాడికి దిగి భయభ్రాంతులకు గురిచేయడంతో పాటు బలవంతంగా డబ్బులు లాక్కున్నారు. చేతిలోని చరవాణిని సైతం లాక్కొనేందుకు యత్నించగా బాధితుడు అక్కడినుంచి తప్పించుకున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసు అధికారులు ఎ.మహేందర్, పి.గోవర్ధన్ దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకున్నారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయమూర్తి ఆదేశాల మేరకు కారాగారానికి తరలించినట్లు వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుని కుటుంబాన్ని పరామర్శ



నిజాంసాగర్ (జుక్కల్) జూన్ 13, ప్రజాదర్బార్: నిజాంసాగర్ మండలంలోని వెల్గనూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కయ్యం వీరారెడ్డి కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని శనివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుమారుడి మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని వారికి మనోధైర్యం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని, వారి బాధలో తాము భాగస్వాము లవుతామ న్నారు. వారి వెంట పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి, ఏఎంసి డైరెక్టర్ వెంకట్ రాంరెడ్డి, పిట్లం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానపురం ప్రతాప్ రెడ్డి,అడ్వకేట్ రాంరెడ్డి,ఎన్ఆర్ఐ భుజం గారి భాస్కర్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ పేరుతో ఫేక్ ఆడియోలపై విచారణకు కాంగ్రెస్ ఫిర్యాదు



కామారెడ్డి జూన్ 13 (ప్రజాదర్బార్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి): కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ పేరుతో సోషల్ మీడియా వేదికల్లో ప్రసారం అవుతున్న ఫేక్ వాయిస్ రికార్డింగ్‌లపై సమగ్ర విచారణ జరపాలని కాంగ్రెస్ నాయకులు పోలీసులను కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఎస్పీ, డీఎస్పీ, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలకు ఫిర్యాదు సమర్పించారు. యూట్యూబ్ ఛానళ్లు, వాట్సాప్ గ్రూపులు మరియు కొన్ని మీడియా సంస్థల్లో ఈ ఆడియోలు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఫిర్యాదులో నాయకులు మాట్లాడుతూ, షబ్బీర్ అలీ గారి వ్యక్తిగత, సామాజిక మరియు రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో తప్పుడు వాయిస్ రికార్డింగ్‌లు ప్రచారంలోకి వచ్చాయని ఆరోపించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆడియోలను ఎడిట్ చేయడం లేదా కృత్రిమ మేధస్సు (ఘూ×) ద్వారా వాయిస్‌లను సృష్టించడం సాధ్యమవుతున్న నేపథ్యంలో, వాటి ప్రామాణికతను ఫోరెన్సిక్ పరీక్షల ద్వారా నిర్ధారించాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా, యూట్యూబ్, వాట్సాప్ తదితర మాధ్యమాల్లో ప్రసారం అవుతున్న ఆడియోల అసలు మూలాలను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకుని సమగ్ర దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. అలాగే తప్పుడు ఆడియోలను తయారు చేసి ప్రచారం చేసిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆడియోల ప్రామాణికత నిర్ధారణ కాకముందే వాటిని నిరంతరం ప్రసారం చేయడం వల్ల వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలుగుతోందని, ఈ విషయంలో మీడియా సంస్థలు మరియు సోషల్ మీడియా నిర్వాహకుల పాత్రపై కూడా విచారణ జరగాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం శ్రీనివాస్ రెడ్డి, పాత రాజు, పండ్ల రాజు, గుడుగుల శ్రీనివాస్, రాజా గౌడ్, చాట్ల రాజేశ్వర్, భూమని బాలరాజు, ఇప్ప శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, సలీం, మీసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి స్నేహ మాక్ పార్లమెంట్‌లో ప్రతిభ కనబర్చిన బాలికలకు కలెక్టర్ అభినందనలు





ప్రజాదర్బార్ జూన్ (జిల్లా ప్రతినిధి కామారెడ్డి): హైదరాబాద్‌లోని పాత అసెంబ్లీ భవనంలో జరిగిన రాష్ట్ర స్థాయి స్నేహ మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బాలికలు ప్రతిభ కనబరిచారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా SERP--DRDA ఆధ్వర్యంలో నిర్వహించిన స్నేహ కిశోర బాలికల సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కామారెడ్డి జిల్లా నుంచి రేఖ రాజంపేట సమంత దోమకొండ నైతిని భిక్నూర్ నవ్యశ్రీ (మాచారెడ్డి) పాల్గొన్నారు. వీరిలో నవ్యశ్రీ సోషల్ జస్టిస్ మంత్రిగా బాధ్యతలు నిర్వహించగా, మిగిలిన బాలికలు పార్లమెంట్ సభ్యులుగా వివిధ సామాజిక అంశాలపై చర్చల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేఖ దివ్యాంగుల రిజర్వేషన్లు, నైతిని మద్యపాన నిషేధం, సమంత బాల్య వివాహాల నిర్మూలన మరియు బాలికల విద్యాభివృద్ధిపై తమ అభిప్రాయాలను సమర్థవంతంగా వెల్లడించారు. వారి ప్రతిభను రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అభినందించారు. తరువాత జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బాలికలను సన్మానించి నోట్‌బుక్స్ బహుమతిగా అంద జేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికలు ఇలాంటి వేదికల ద్వారా నాయకత్వ లక్షణాలు, సామాజిక అవగాహన పెంపొం దించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గిరి, DRDO దామోదర్ రెడ్డి, అదనపు ఐ=ఋా విజయలక్ష్మి, DPM\T, APవీలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రక్త దానం మహాదానం

**– లెక్చరర్ ఉమాశేషారావు**

కామారెడ్డిజిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి జూన్ 13
ప్రతి సంవత్సరం జూన్ 14 రోజున ప్రపంచ రక్త దాతల దినోత్సవం జరు పుకుంటారు. రక్తంయొక్క ప్రాముఖ్యం తెలియడం ర క్త కొరత సమస్యలపైఅవ గాహన కల్పించడం ఈ దినోత్సవాన్ని ప్రపంచఆరో గ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. రక్తదానం ద్వారా మన ఇతరుల కు సాయం చేస్తాం ఇదిమాన వత్వాన్ని పెంచే గొప్ప ఎ లాంటి లాభం ఆశించకుం డా చేసే సేవ ఇతరులు కూడా రక్తదానం చేయడా నికి ప్రేరణగా నిలుస్తుంది. రక్తదానం వల్ల దాతకు ఆ రోగ్య ప్రయోజనాలు చేకూ రుతాయి శారీరంలో కొత్త రక్త కణాలు తయా రు కి సహాయ పడుతుంది. ఆరోగ్యాన్నిపర్యవేక్షించుకునే అవకాశం హిమోగ్లో బిన్ బిపి వంటి పరీక్షల ద్వారాలభిస్తుంది. రక్తదానం ఒక అత్యంత గొప్ప సేవ. ఇది మనుషుల ప్రా ణాలు రక్షించే మహత్తర దానం దీని ప్రాధాన్యత ఇలాఉంటుంది,ప్రమాదాలు శస్త్ర చికిత్సలు, ప్రసవ సమయంలో రక్తంఅవసరం అవుతుంది,ఒకేసారి రక్తదానం చేస్తే ఇద్దరు ము గ్గురు ప్రాణాలు కాపడ వచ్చు రక్త దానం చేసే విధానం,ఎవరు రక్త దానం చేసే విధానం,రక్త దానం చేయడం సుల భం, సురక్షితం అప్పుడు




దశల వారి గా విధానం యోగ్యత లు చూద్దాం నమోదు రక్త దాన శీబిరం లేదా ఆసుపత్రి లో మీ వివరాలు నమోదు చేస్తారు. బి.పి, హిమోగ్లోబిన్, బరువు పరీక్షలు చేస్తారుమీరు రక్తదానం చేయడానికి సరిపోతారా అనినిర్ణయిస్తారు,సుమారు 350 నుంచి 450 మిల్లి లీటర్ల రక్తాన్ని తీసుకుం టారురక్తదానం తర్వాత 10 నుండి 15 నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలి జ్యూ స్ లేదా తేలికపాటి ఆహా రం ఇస్తారు. వయస్సు 18 నుంచి 65సంత్సరాలు,బరువు కనీసం 50కిలోలు, ఆరోగ్యం బాగుండాలి, హిమోగ్లోబిన్ తగినంత స్థా యిలోఉండాలి. రక్తదానం చేయకూడని వారు. జ్వ రం,జలుబు,ఇన్ఫెక్షన్లు ఉన్నవారు, కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవా రు,రక్తదానం చేసే ముం దు తేలికపాటి ఆహారం తీసుకోవాలి,నీరు బాగా తాగాలి,నిద్రఉండాలికొన్ని గంటలు బరువైన పనులుచేయకండి,ఎక్కువ ద్రవాలు తాగండి,రక్త దానం చేయడం చాలా సురక్షితం మరియు సుల భం ఇది ఒకరి ప్రాణాన్ని కాపడే మహత్తర సేవ. ఈ రోజు మీరు ఇచ్చే రక్తం రేపు ఎవరో ప్రాణాలు కాపడవచ్చు.

# జనగామ గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



సదాశివనగర్ జూన్ 13 (ప్రజాదర్బార్ (ప్రతినిధి): సదాశివనగర్ మండలం జనగామ గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కొత్త కమిటీపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు వెల్లడించారు. ఈ కమిటీలో అధ్యక్షుడిగా మొలిగే సంజీవులు, ఉపాధ్యక్షుడిగా అంబీర్ సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా కిసరి భూమయ్య, కార్యదర్శిగా రాంప్రసాద్, కోశాధికారిగా నర్సయ్యను ఎంపిక చేశారు. అలాగే సోషల్ మీడియా ఇంచార్జ్‌గా శ్రీధర్ రావు, యూత్ అధ్యక్షుడిగా పసుపుల ప్రభాకర్‌ను నియమించారు. నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం మేమున్నాం ఆర్థిక సహాయం.

**– ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం.**



చర్ల జూన్ 13-ప్రజాదర్బార్.: ఆర్ కొత్తగూడెం నివాసితులైన శ్రీ కూరపాటి వెంకటేశ్వరరావు - శ్రీదేవి లకు చెందిన రేకుల షెడ్డు ఇల్లు ఇటీవలి గాలిదుమారాలకు కూలిపోవడం జరిగింది. వీరు రోజువారీ కూలీ చేస్తే గానీ పూట గడవని స్థితి. అటు ఎండలకు - ఇటు వర్షాలకు నిలువ నీడ లేక బాగు చేయించుకొనే స్తోమత లేని పరిస్థితుల్లో ఆర్థిక సహాయం కోసం మీకోసం మేమున్నాం టీం ను ఆశ్రయించడంతో వాట్సాప్ గ్రూపుల ద్వారా ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన 9,500/- అమౌంట్ ను ఈరోజు ఉదయం చర్ల లోని మేమున్నాం కార్యాలయంలో సంస్థ సభ్యులు కార్తికేయ రోహిత్ చేతుల మీదుగా వార్కి అందించడం జరుగింది. ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ అనుకోని ప్రకృతి విపత్తుల వలన ఈ కుటుంబం రోడ్డున పడ్డ పరిస్థితి చూసి చాలా బాధ పడడం జరిగిందని, పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు మనమంతా తలా ఓ చేయి వేసి సహాయమందిస్తే, వార్కి ఎంతో మేలు చేసిన వారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి వి ప్రతాప్, దొడ్డి సూరిబాబు, సొల్లంగి నాగేశ్వరరావు, కవ్వాల రాము, మామిడి సాయి, రామ్మోహన్ రావు, మెంతుల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Sunday, June, 14, 2026

# మా సంఘాల నిధులు కాజేశాడు ఇప్పించండి మహాప్రభో

**- ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అంటున్నా అధికారులు మాత్రం మాకు పంగనామాలు పెడుతున్నారు - పదేళ్లుగా స్వయం సహాయక నిధులను గోల్మాల్ చేసి కజేస్తున్న వివోప - పైసా పైసా కూడా పెట్టుకుంటే గద్దలాగా మా డబ్బులు దోచుకుపోతున్న వివోప లక్ష్మయ్య**



దేవరకొండ మండలం13జూన్ ప్రజాదర్బార్వివోఏ చేసిన అక్రమాలపై జిల్లా నుండి మండలం దాకా ఎక్కడ ఫిర్యాదు చేసిన పట్టించుకునే అధికారి లేడా!లేదా అధికారుల కనుసన్నాల్లోనే వివోప లక్ష్మయ్య అక్రమాలకు పాల్పడుతున్నాడా"తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నారు.దీని కింద మహిళా సంఘాలకు అప్పట్లో ఇస్తున్న రూ.5 లక్షల వడ్డీ లేని రుణాల పరిమితిని ఏకంగా రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచింది. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ఐదేళ్లలో లక్ష కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించాలని ప్రభుత్వం ప్రణాళికలుమహిళలకు ఏటా రూ.20,000 కోట్ల చొప్పున బ్యాంక్ లింకేజీ రుణాలు అందించాలని నిర్ణయించారు.మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవసరమైన సదుపాయాలను, ప్రత్యేక నిధులను ప్రభుత్వం విడుదల చేస్తోంది.నేరేడుగొమ్ము మండలం,తిమ్మాపురం గ్రామంలో జిల్లా లక్ష్మయ్య అనే గ్రామ సంఘ సహాయకుడు(వివోఏ) ఆర్థిక అవకతవకలకు, మోసానికి పాల్పడ్డారని,దేవరకొండలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా వివిధ కమ్యూనిటీ బ్యాంక్ ఖాతాల నుండి వేల రూపాయల నకిలీ సంతకాలు,అనధికారిక బ్యాంకు బదిలీలు చేశాడని నల్గొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డిఆర్డిఓ)కి,మూడు నెలల క్రితం తేదీ:12 మార్చి 2026న అధికారిక అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి ఉపయోగం లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది.దుర్వినియోగం చేయబడిన నిధులపై విచారణ జరపాలని,నిందితుడైన అధికారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్న అనుబంధ సంఘాల సభ్యులకు ఎక్కడ న్యాయం దొరుకుతుందో తెలియక నల్లగొండ జిల్లా యంత్రాంగం నుండి మండలం అధికారుల వరకు తిరగని కార్యాలయం లేదు ఎక్కడను మెట్లు లేదు.అయినా వీరి సమస్యకు పరిష్కారం దొరకలేదు.చేసేది ఏమీలేక నేరుగా నేరడిగొమ్ము పోలీస్ స్టేషన్లో జిల్ల లక్ష్మయ్య పై ఫిర్యాదు చేసిన స్వయం సహాయక సంఘాల అధ్యక్షులు సభ్యులు.పూర్తి వివరాల్లోకి వెళితే తిమ్మాపురం గ్రామానికి సంబంధించిన స్వయం సహాయక సంఘాలకు అసిస్టెంటుగా పనిచేస్తున్నాడు.గత కొంతకాలంగా





విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు.ఆయన దేవరకొండలో నివాసం ఉంటూ,గ్రామ సంఘం స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందుబాటులో ఉండటం లేదని సంఘాల సభ్యులు తీవ్రంగా విమర్శించారు.2018నుండి ఎలాంటి సమావేశాలు నిర్వహించడం లేదు.దీనివల్ల ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద మహిళలకు అందడం లేదు.ముఖ్యంగా,గ్రామ సంఘం కార్యవర్గ సభ్యులకు తెలియకుండా,వారి సంతకాలను ఫోర్జరీ చేసి,గ్రామ సంఘం,వాటర్ షెడ్ లక్షల నిధులను తన వ్యక్తిగత ఖాతాకు,ఇతరుల ఖాతాలకు మళ్ళించి దుర్వినియోగానికి పాల్పడ్డారు.నిధుల దుర్వినియోగ వివరాలు(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,దేవరకొండ:గ్రామ సంఘం ఆర్థిక లావాదేఎలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నాము. నిధుల దుర్వినియోగానికి,ఫోర్జరీ సంతకాలతో తన సొంత ఖాతాకు మళ్ళించుకున్నారు.అంతేకాకుండా,తిమ్మాపురం గ్రామ సంఘం నిధులను నేరేడుగొమ్ము సంఘాలకు లోన్ల రీపేమెంట్ రూపంలో మళ్ళించి,వారు తిరిగి చెల్లించిన మొత్తాన్ని ఇతర రుణాలకు మల్లించినాడు.కావున,ఉన్నతాధికారులు స్పందించి మా గ్రామ సంఘం ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. నిధుల దుర్వినియోగానికి,ఫోర్జరీకి పాల్పడిన వివోఏ జెల్ల లక్ష్మయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తిమ్మాపురం స్వయం సహాయక అనుబంధ సంఘాల అధ్యక్షులు మెంబర్లు కోరుతున్నారు.

## ఈనెల 14న గ్రామపంచాయతీ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం



మాడుగులపల్లి ప్రతినిధి (ప్రజాదర్బార్ )జూన్ 13:- మండలంలోని సీత్యాతండ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మాణం పూర్తిచేసుకున్న నూతనగ్రామప ంచాయతీకార్యాలయం భవనాన్ని ఈనెల14ఆదివారం ప్రారంభించనున్నట్లుసీత్యాతండ గ్రామపంచాయతీ సర్పంచ్, రాయరపు ఉమాదేవి-వెంకన్న తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ సీత్యాతండ గ్రామపంచాయతీ నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,లతో పాటు వివిధ హోదా లలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధు లు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు.సీత్యా తండ గ్రామ పంచాయితీ,పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బొల్లేపల్లి యువ అధ్యాపకుడికి పీహెచ్‌డీ పట్టాలి

**-సౌరశక్తి పరిశోధనలో డా.లింగస్వామి రెడ్డి ప్రతిభ**



**భువనగిరి,ప్రజాదర్బార్ జూన్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా బొల్లేపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ కందాడి లింగస్వామి రెడ్డి (లింగారెడ్డి) పీహెచ్‌డీ పట్టా సాధించారు.ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఆయన,సత్యభామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో సౌరశక్తి వినియోగానికి సంబంధించిన ఇన్వర్టర్ సాంకేతికతపై పరిశోధన చేసి పీహెచ్‌డీ అందుకున్నారు.గ్రామీణ నేపథ్యం నుంచి ఉన్నత విద్యలో రాణించిన ఆయన విజయం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

# ఇందిరమ్మ చీరల పంపిణీలో అధికారుల నిర్లక్ష్యం..

**-కొత్త వివాదానికి తెరలేపిన మున్సిపల్ సిబ్బంది.. -పేదలకు పంచే చీరలపై ఇంత చిన్న చూపా...,? -చెత్త సేకరించే ఆటోలో చీరల తరలింపు పై పలువురు విమర్శలు.. -ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళా సంఘాలు.. -ఈ ఘటనపై అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలి.. - అంటున్న పట్టణ ప్రజలు..**



**జగిత్యాల, జూన్ 13, (ప్రజాదర్భార్)**జగిత్యాల పట్టణంలో ఇందిరమ్మ చిరెలు పంపిణీలో అధికారులు నిర్లక్ష్యం. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం దసర పండగను పురస్కరించుకొని ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది.. అయితే ప్రభుత్వం మారడంతోనో లేక అధికారుల అలసత్వమేమో, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్య వైఖరి ఏదైతేనే మి ఇందిరమ్మ చీరల పంపిణీ ఇప్పుడు జగిత్యాల పట్టణంలో పూర్తిగా అవమానాల పాలైంది.వివరాల్లోకి వెళితే జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అయితే ఈ పంపిణీ సక్రమంగా సాగడం లేదని ఉదయం వస్తే మధ్యాహ్నమైన అధికారుల తమకు చీరలు అందివ్వడం లేదని పిల్లలు ఇంటి దగ్గర వేచి చూస్తున్నారంటూ ఎండను తట్టుకొని నిలబడుతున్నామని మహిళలు గత రెండు మూడు రోజులుగా పట్టణంలో వాపోతున్నారు.అయినా స్థానిక ప్రజాప్రతినిధులు ఎవరు కూడా ఈ విషయంపై స్పందించకపోవడం శోచనీయం..? ఇదిలా ఉండగా ఈరోజు మాత్రం మున్సిపల్ సిబ్బంది ఒక్క అడుగు ముందుకేసారని చెప్పుకోవచ్చు..చీరల పంపిణీ కార్యక్రమం కోసం మెప్మా కార్యాలయం నుండి చీరలను తరలించడానికి వినియోగించాల్సిన వాహనాలను ప్రతినిత్యం వీధి వీధి తిరుగుతూ చెత్తను సేకరించి వాహనాలలో చీరలను తరలించడం వివాదానికి కేంద్రబిందువైంది..



ఈ సంఘటనపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. మాకు ఇచ్చే చీరలపై అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు ఇంత చిన్న చూపా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ప్రజాధనంతో కొనుగోలు చేసిన చీరలను ఇలా చెత్త సేకరించే వాహనాల్లో తరలించడం ఏంటని..? ఏదైనా మహిళలకు అందించే గౌరవం అంటూ విమర్శిస్తున్నారు.. ఈ చీరలు పంపిణీ చేయకున్నా పర్వాలేదు కానీ ఇలా ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని అవమానించడం సరికాదంటూ . ఈ ఘటనపై అధికారులు స్పందించి వెంటనే ఎవరిని ఇవ్వాలని పట్టణవాసులు కోరుతున్నారు.. ప్రస్తుతం ఈ అంశం జగిత్యాల పట్టణంలో చర్చకు కేంద్ర బిందువైంది..ఇకనైనా ఇలాంటివి జరగకుండా అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు ఆర్టికల్

## అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఆరాలి

**-సింగన్నగూడెం డబుల్ బెడ్రూం కాలనీలో క్షేత్రస్థాయి పరిశీలన**



**భువనగిరి,ప్రజాదర్బార్ జూన్ 13:**భువనగిరి పట్టణంలోని సింగన్న గూడెం కాలనీలో కొనసాగుతున్న డబుల్ బెడ్రూం పెండింగ్ పనులను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పరిశీలించారు.తాగునీటి సరఫరా,విద్యుత్,అంతర్గత రహదారులు తదితర మౌలిక వసతుల పనులను తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేశారు.పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చింతకాని మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న.... మాజీ జెడ్పీ చైర్మన్ కమల్ రాజు

**ప్రజా దర్బార్ చింతకాని జూన్ 13.....(ప్రతినిధి)**మధిర నియోజకవర్గం చింతకాని మండలంలోని నాగులవంచ రైల్వే కాలనీ మరియు తిర్లాపురం గ్రామాల్లో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించిన ఖమ్మం జిల్లా జుః జడ్పీ చైర్మన్ దీ=ూ పార్టీ మధిర నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ లింగాల కమల్ రాజు,ముందుగ నాగలవంచ రైల్వేకాలని మాజీ సర్పంచ్ పరిటాల యలమంద నాయనమ్మ మరణించినందున వారిని పరామర్శించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు ,అనంతరం తిర్లాపురం మాజీ సర్పంచ్ బండి రామారావు తండ్రి బండి వెంకటేశ్వర్లు దశ దిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి నివాళు లర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల దీ=ూ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

**- మహిళ మృతి.. భర్తకు తీవ్ర గాయాలు..**

**ప్రజాదర్బార్ నాగార్జునసాగర్ / పెద్దవూర జూన్ 13** :-నాగార్జునసాగర్, జూన్ 13 (సాక్షి ప్రతినిధి): నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని శ్మశానవాటిక సమీపంలో శనివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం సుమారు 8.45 గంటల సమయంలో స్విఫ్ట్ డిజైర్ కారు, మహీంద్రా టార్ వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో స్విఫ్ట్ డిజైర్ కారులో ప్రయాణిస్తున్న హైదరాబాద్ సనత్‌నగర్‌కు చెందిన పాలపర్తి కాత్యాయని (55) అక్కడికక్కడే మృతి చెందారు.అదే కారులో ఉన్న ఆమె భర్త పాలపర్తి శ్రీనివాసరావు (66) తీవ్రంగా గాయపడగా, వెంటనే స్థానికులు మరియు పోలీసులు ఆయనను నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని ప్రభుత్వ కమలా నెహ్రూ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద తీవ్రత కారణంగా ఆయన తీవ్ర షాక్‌కు గురై మాట్లాడలేని స్థితిలో ఉన్నట్లు సమాచారం.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఘటనపై విజయపురి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ఉపాధి కూలీలకు భోజన వసతి

**-వెంకటాపురంలో సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు**

**తుర్కపల్లి,ప్రజాదర్బార్ జూన్ 13:** తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ కర్రే మాధవి--కరుణాకర్ గౌడ్,ఉప సర్పంచ్ ఉదయ్ రెడ్డి భోజన వసతి కల్పించారు. గ్రామాభివృద్ధిలో కూలీల పాత్ర ఎంతో కీలకమని,వారి సంక్షేమానికి గ్రామపంచాయతీ ప్రాధాన్యత ఇస్తుందని సర్పంచ్ తెలిపారు.సర్పంచ్,ఉప సర్పంచ్‌లను కూలీలు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు కొడపాక అక్షిత మహేష్,పల్లెపాటి అనిల్,గుంటి నాగరాజు, ప్రజాప్రతినిధులు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

**-యశోదమ్మ మృతికి సంతాపం తెలిపిన బూడిద బిక్షమయ్య గౌడ్**



**తుర్కపల్లి,ప్రజాదర్బార్ జూన్ 13:**తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి తల్లి సోక్కుల యశోదమ్మ మరణించడంతో ఆమె కుటుంబాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా యశోదమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్,సర్పంచులు బద్దు నాయక్,చిన్న నరసింహారెడ్డి,ఉపసర్పంచ్ రాగుల లతా మహేష్,నాయకులు గుంటి శ్రీశైలం,తుపాకీ బాలరాజు,గురు బాలరాజు,భాస్కర్ నాయక్,రామోజీ నాయక్,రాజేష్ నాయక్ ,కనకయ్య,మోహన్ నాయక్,శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# రాయగిరి చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**-విచారణలో బాచుపల్లి వాసిగా గుర్తింపు -ఆత్మహత్యగా ప్రాథమిక నిర్ధారణ**

భువనగిరి,ప్రజాదర్బార్ జూన్ 12:భువనగిరి పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు రాయగిరి చెరువులో ఒక గుర్తుతెలియని మగ మృతదేహం లభ్యమైంది.మధ్యాహ్నం సుమారు 2.40 గంటల సమయంలో మృతదేహాన్ని వెలికితీశారు.ప్రాథమిక విచారణలో మృతుడు బాచుపల్లి ప్రాంతానికి చెందిన కాశీరాజు శ్రీనివాస్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని గుర్తించారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా మనస్థాపానికి గురై శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు సమాచారం.ఈ ఘటనపై భువనగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అర్చకుల సంక్షేమానికి మంత్రి కొండా సురేఖ గ్రీన్ సిగ్నల్

**- సంక్షేమ పథకాల ప్రయోజనాల పెంపు.. డీడీఎన్ అర్చకుల్లో హర్షం**

**- మంత్రి కొండా సురేఖకు రుణపడి ఉంటాం**

**- రాష్ట్ర అధ్యక్షుడు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ**



**భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి జూన్ 13.** దేవాదాయ శాఖలో పనిచేస్తున్న అర్చకులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. అర్చకుల కడుపు నిండితేనే దేవాలయాల్లో పూజలు, నైవేద్యాలు, సేవలు సక్రమంగా జరుగుతాయని పేర్కొంటూ అర్చకులు, ఉద్యోగులకు అందుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను మరింత పెంచుతున్నట్లు ప్రకటించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాల యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 కార్యనిర్వహణ అధికారులుగా పదోన్నతి పొందిన 26 మంది ఈవోలకు మంత్రి ప్రమోషన్ ఉత్తర్వులు అందజేశారు. అదే సందర్భంగా అర్చక, ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్ ద్వారా అమలవుతున్న రిటైర్మెంట్ గ్రాట్యూటీ, ఉపనయన గ్రాంట్, ఇంటి నిర్మాణం, విద్యా పథకం తదితర సంక్షేమ పథకాల ప్రయోజనాల పెంపును ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యోగులు, అర్చకులు సంతృప్తిగా ఉంటేనే భక్తులకు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. దేవాలయాల నిర్వహణను బలోపేతం చేయడానికి అవసరమైన అదనపు సిబ్బందిని నియమించే దిశగా చర్యలు చేపడతామని వెల్లడించారు. అలాగే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత కోసం ప్రత్యేక వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెంచిన సంక్షేమ ప్రయోజనాలు 2026 ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి వచ్చాయని మంత్రి స్పష్టం చేశారు. గ్రీన్ ఛానల్ విధానంలో ఆర్థిక ప్రయోజనాలు నేరుగా అర్చకుల బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా డిజిటల్ వ్యవస్థను తీసుకురానున్నట్లు తెలిపారు. మంత్రి నిర్ణయంపై డీడీఎన్ అర్చకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ హర్షం వ్యక్తం చేశారు. అర్చకుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్న మంత్రి కొండా సురేఖకు అర్చక సమాజం రుణపడి ఉంటుందని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీడీఎన్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి సాంబయ్య, జిల్లా అధ్యక్షుడు వెంకట రమణాచార్యులు, విజయ్ కుమార్, వంశీకృష్ణ, సత్యనారాయణాచారి, హరిరఘు శర్మ, మహదేవ్, సాంబశివుడు, శివకుమార్, వ్యాంసాని రాజు తదితరులు మంత్రి కొండా సురేఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అర్చకుల సంక్షేమం కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు దేవాదాయ శాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు పేర్కొన్నారు.

# శ్రీ సాయినాథ్ యూత్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు మహానంది పురస్కారాలు





**జమ్మికుంట ప్రతినిధి, జూన్ 13 (ప్రజాదర్బార్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జమ్మికుంట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీ సాయినాథ్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బోరాల గోపి, ప్రధాన కార్యదర్శి బలబత్తుల శ్రీకాంత్ కు ప్రతిష్ఠాత్మక మహానంది పురస్కార్ అవార్డులు ప్రదానం చేశారు. గత 25 సంవత్సరాలుగా సమాజ సేవలో భాగంగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు విశేష సేవలందిస్తున్నందుకు వీరిని ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తూ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న వీరి సేవలను సభలో పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ, తమ సేవలను గుర్తించి పురస్కారానికి ఎంపిక చేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజాభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ పురస్కారం తమపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయినాథ్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కందారపు రాజేష్, సభ్యులు తుమ్మ రాజేష్, ఆకుల సురేష్, గుత్తికొండ శ్రీధర్, లడే శ్రీకాంత్, అనిల్, రాజు తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.



# పెట్రోల్ పంపు కొలతల్లో మోసం..

**- నష్టపోతున్న వాహనదారులు.....**

**- నామమాత్రం తనిఖీలతో అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.....**






**కొల్చారం, జూన్ 13: (ప్రజా దర్బార్ )** పెట్రోల్,డీజిల్ కొలతల్లో మోసం నష్టపోతున్న వాహనదారులు. మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని హెచ్, పి పెట్రోల్ పంప్ యజమానులుప్రజల నెత్తిన శఠగోపం పెడుతూ దండుకుంటున్నారు . కొలతలలో మోసం కల్తీ పెట్రోల్ డీజిల్ అమ్మకాలతో జనాలు బెంబేలెత్తిపోతున్నారు. తనిఖీ చేయవలసిన అధికారులు నామమాత్రపు తనిఖీలతో బంకు యజమానుల కు తొత్తులుగా మారుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పెట్రోల్ పంపు యజమానుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది అని పలువురు ఆరోపిస్తున్నారు . శనివారం ఓ రైతు 1200 రూపాయల డీజిల్ కొనుగోలు చేయగా తక్కువ రావడంతో ఈ విషయము వెలుగులోనికి వచ్చింది. దీంతో పెట్రోల్ బంకు సూపర్వైజర్ కలుగచేసుకుని తక్కువ వచ్చిన విషయమై రైతుతో మాట్లాడి డబ్బాలో ఉన్న డీజిల్ మళ్లీ కొలతలు వేసి రైతు చెల్లించిన రూపాయలకు సరిపడా డీజిల్ పోయించి గొడవ సద్దుమణిగించారు. ఇది ఇలా ఉండగా ఎంతోమంది వాహనదారులు ఆదరాబాదరగా తమ వాహనాలలో పెట్రోల్, డీజిల్ పోసుకొని వెళుతుంటారు. దీంతో వాహనదారులు ఇలాంటి కొలతల వలన చాలా నష్టపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి కొలతల్లో పొరపాటు లేకుండా నాణ్యతలో లోటు రాకుండా చూడవలసిన అవసరం ఉందని వాహనదారులు కోరుతున్నారు.

# 12 ఏళ్ల మోదీ పాలన చారిత్రాత్మకం

**-బీజేపీ అధికార ప్రతినిధి డా.ప్రభా గౌడ్**



**హైదరాబాద్, జూన్ 13 (ప్రజా దర్బార్) :** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని గత 12 ఏళ్ల పాలన దేశ చరిత్రలో సంస్కరణలు, అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కొత్త దిశను చూపిందని బీజేపీ అధికార ప్రతినిధి డా.ప్రభా గౌడ్ పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మోదీ పాలనలో భారత్ అంతర్జాతీయ వేదికలపై గౌరవప్రదమైన స్థానం సంపాదించిందని అన్నారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. జన్‌ధన్ ఖాతాలు, జల్ జీవన్ మిషన్, పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా కోట్లాది మందికి ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. తీన్ తలాక్ రద్దు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు, వక్ఫ్ చట్ట సంస్కరణలు వంటి కీలక నిర్ణయాలను మోదీ ప్రభుత్వం అమలు చేసిందని చెప్పారు. కోవిడ్ సమయంలో 'వ్యాక్సిన్ మైత్రి' ద్వారా 100కుపైగా దేశాలకు వ్యాక్సిన్లు పంపిణీ చేసి భారత్ ప్రపంచానికి ఆపద్బాంధవుడిగా నిలిచిందని అన్నారు. గత 12 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరిక రేఖకు ఎగువకు చేరారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, పార్టీ అధికార ప్రతినిధి చికోటి ప్రవీణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధుకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వీరేందర్ యాదవ్, కార్యక్రమ సమన్వయకర్త నరసింహ పాల్గొన్నారు.

# 15న అర్వపల్లిలో జరిగే బిఎల్ఏ ల సమావేశంను జయప్రదం చేయండి

**- బూత్ లెవెల్ ఏజెంట్లు,బిఆర్ఎస్ సభ్యత్వ ఇంచార్జీ లు హాజరు కావాలి**

**- బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య**



**తుంగతుర్తి (ప్రజాదర్బార్)** ఈ నెల 15 సోమవారం రోజున అర్వపల్లి మండలకేంద్రం లో లక్ష్మీ ఫంక్షన్ హాల్లో మాజీశాసనసభ్యులు కిషోర్ అన్న అధ్యక్షతననియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్లు. బిఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ ఇంచార్జీ ల సమావేశం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గౌ గుంతకండ్ల జగదీష్ రెడ్డి. ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జీ రాష్ట్ర బిఆర్ఎస్ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, నియోజక వర్గం సభ్యత్వ ఇంచార్జీ యలగందుల వెంకటేశ్వర్లు హాజరు అగుదురు కావున ప్రతి గ్రామం నుంచి పేర్లు పంపిన బూత్ ఏజెంట్ మరియు సభ్యత్వ ఇంచార్జీలు. సర్పంచ్ లు. మాజీ ప్రజాప్రతినిధులు మండల. గ్రామ పార్టీ ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరు కాగలరు. కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు లో పూర్తిగా విఫలమైంది. వర్షాకాలం ప్రారంభం అయి 20రోజులు అవుతున్న వ్యవసాయ శాఖ ప్రణాళిక మీద స్థానిక ఎమ్మెల్యే కానీ. జిల్లామంత్రి కానీ ఇంతవరకు రివ్యూ జరిపిన పాపాన పోలేదు. గత రెండున్నర ఏండ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేఖ.. ప్రజా వ్యతిరేఖ విధానాలు అవలంవిస్తుంది కావున కాంగ్రెస్ ప్రభుత్వానికి. కాంగ్రెస్ పార్టీకి తగిన గుణ పాఠం చెప్పేందుకు జరుగుతున్న నేపథ్యంలో ప్రతిఒక్కరు భాద్యతగా సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ మండల నాయకులు గోపగాని రమేష్ సర్పంచ్ ఎల్లయ్య, నాగమల్లు,వెంకటేష్, టౌన్ ప్రెసిడెంట్ గోపగాని శ్రీనివాస్, గోపగాని వెంకన్న.. తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను అందుకోవడం కోసం గో టు విలేజ్ కార్యక్రమం

**-ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సూర్యపేట జిల్లా ఇన్చార్జ్ బచ్చలకూరి. వెంకటేశ్వర్లు మాదిగ**

**నూతనకల్ జూన్ 13( ప్రజా దర్బార్)** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మాదిగ జాతి విద్యార్థుల్లో అక్షరాస్యతను పెంచి ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను అందిపుచ్చుకునేలా చైతన్యం పరచడం కోసం గోటు విలేజ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, నూతనకల్ మండల కేంద్రంలోని నిర్వహించిన ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మెస్ ఎఫ్ అనుబంధ సంఘాల నియోజకవర్గ సన్నాహక సమావేశంలో తెలియజేశారు. అలాగే తుంగతుర్తి నియోజకవర్గం ప్రతి గ్రామంలో జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించేలా జాతిని సంఘటితం చేస్తూ కృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ ఎఫ్. ఇంచార్జ్ నాయకులు యాతాకుల రాజన్న మాదిగ, ఎంఎస్పి సూర్యపేట జిల్లా అధ్యక్షులు ఏపూరి రాజు మాదిగ ,పాల్వాయి పరశురాములు మాదిగ ,నూతనకల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గంగాధరి లక్ష్మీకాంత్ మాదిగ, కొండగడుపుల శ్రీను మాదిగ, కొడిశాల లింగన్న, మిరియాల చిన్ని, జీలకర్ర బిక్షపతి ,గంగాధరి పరుశురాములు, మిరియాల చిరంజీవి, కొమ్ము వెంకన్న, బత్తుల రవి ,నవిల యశోద తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని రామకోటి సంస్థ ఆధ్వర్యంలో అభిషేకాలు

**- నిర్వహించిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



**రాయపోల్ జూన్ 13 (ప్రజాదర్బార్):** ఈ సంవత్సరం వర్షాలు సంమృద్ధిగా కురవాలని శనివారంనాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలోని రామాలయంలోని సీతారాములకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు ఘనంగా నిర్వహించి వేడుకున్నారు. అనంతరం భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ వర్షాలు సంమృద్ధిగా కురుస్తేనే రైతు ఆనందంగా ఉంటారన్నారు. వర్షాలు సంమృద్ధిగా కురిసినట్లయితే పాడి పంటలు పండుతాయన్నారు. దీని ఆధారంగా వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికి రైతే వెన్నుముఖ. అలాంటి రైతు సుఖంగా లేకుంటే పరిపాలనా అస్తవ్యస్థంగా మారుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయ అధ్యక్షులు ఎనిశెట్టి వెంకటేశం, నాయిని ఆదిరెడ్డి, బిక్కుమల్ల నగేష్, శ్రావణ్, చంద్రమౌళి, రామకృష్ణ, చంద్రం పాల్గొన్నారు.

# ఉద్యాన శాఖ కమిషనర్ ను కలసిన అధికారులు



**సూర్యాపేట , ప్రజాదర్బార్ ప్రతినిధి:** రాష్ట్ర ఉద్యాన పట్టు పరిశ్రమ కమిషనర్ ఎం డి యాస్మిన్ బాషా ను సూర్యాపేట జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య ఆధ్వర్యంలో అ శాఖ జిల్లా సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం నల్లగొండ పట్టణంలో జరిగిన బత్తాయి రైతుల సమావేశానికి విచ్చేసిన కమిషనర్ ను శాలువా తో సత్కరించి బోకే అందజేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఈ సంవత్సరం సూర్యాపేట జిల్లా కు ప్రభుత్వం ఇచ్చిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యం పూరిచేయాలన్నారు. టీ జి ఆయిల్ ఫెడ్ సంస్థ ను సమానవ్యం చేసుకొని జిల్లాలో ఆయిల్ పామ్ సాగు ను ప్రోత్సాహించాలని కోరారు. ఉద్యాన శాఖ పథకాలు క్షేత్ర స్థాయిలో తీసుకు వెళ్లి రైతులు రాయుతి లు సద్వినియోగం చేసుకొని పంట మార్పిడి చేయనుకునేలా కృషి చేయాలనీ అన్నారు. కమిషనర్ ను కలసిన వారిలో జిల్లా లోని ఉద్యాన అధికారులు కట్ట స్వాతి, ఎల్ ప్రదీప్తి, పి అనిత, వి. ప్రమిత, విస్తరణ అధికారులు రంగు ముత్యం రాజు, కట్టాగూరి రాము, వంగూరి అనిల్, అంకతి ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

# నేచర్స్ లెగసీ' ఫోటోగ్రఫీ ప్రదర్శన ప్రారంభం



**హైదరాబాద్, జూన్ 13 (ప్రజా దర్బార్) :** ప్రముఖ వన్యప్రాణి ఛాయాచిత్రకారుడు హైమాకర్ వల్లూరి రూపొందించిన 'నేచర్స్ లెగసీ' వన్యప్రాణి, ప్రకృతి ఛాయాచిత్రాల ప్రదర్శనను హైదరాబాద్ లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, హెచ్ఎండీఏ ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ ఐఏఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్-ఇండియా ట్రస్టీ, హైదరాబాద్ కార్యాలయ ఛైర్మన్ అనిల్ కుమార్ వి. ఈపూర్, భారత ప్రభుత్వ మాజీ శాస్త్ర సాంకేతిక శాఖ కార్యదర్శి డా. శ్రీవారి చంద్రశేఖర్, ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ అనూప్ సింగ్ ఐఎఫ్ఎస్ పాల్గొన్నారు. జూన్ 14 వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో హైమాకర్ వల్లూరి రెండు దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా చిత్రీకరించిన అరుదైన వన్యప్రాణులు, ప్రకృతి దృశ్యాల ఛాయాచిత్రాలు ప్రదర్శిస్తున్నారు. ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఈ ప్రదర్శన దోహదపడుతుందని ప్రముఖులు అభిప్రాయపడ్డారు. హైమాకర్ వల్లూరి మాట్లాడుతూ, ప్రకృతి వైవిధ్యం, అందం, పరిరక్షణ అవసరాన్ని ప్రజలకు చేరవేయడమే 'నేచర్స్ లెగసీ' లక్ష్యమని తెలిపారు. తెలంగాణ జీవ వైవిధ్యంపై ప్రత్యేక ఫోటో ఆల్బమ్ రూపొందించాలని జయేష్ రంజన్ సూచించారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2 10 27/1, Main Road, Uppal, Hyderbad 39, Published From H.No.2 10 27/1, Main Road, Uppal, Hyderabad 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040 27201814, Cell: 9440391525, E mail :prajadarbar94@gmail.com